


# దేవుని బిడ్డగా





# ఉండుట ఎలా





సాక్ష్యమిచ్చువాని ఎడిషన్

దీనిలో ఉన్నవి: మీ కథను ఎలా చెప్పాలి మరియు ఎలా సాక్ష్యమివ్వాలి

# దేవుని బిడ్డగా ఉండుట ఎలా

## డేవిడ్ హోపెల్

### ఈ పరిచర్యలో సహకరించండి

ప్రిసన్ ఇవాంజిలిజం దేవుని బిడ్డగా ఉండుట ఎలా అను పుస్తకమును ముద్రించి అమెరికాలోని 2100 జైళ్ళలో ఇరవై లక్షల మంది ఖైదీలకు ఉచితముగా పంచిపెడుతుంది. హృదయములను మార్చి జైళ్ళను మూసివేయుట మా ఉద్దేశ్యమైయున్నది. యేసు క్రీస్తును నమ్మి, ఆయనను ప్రేమించుట ద్వారా ఇది సాధ్యమవుతుంది. హృదయములో మార్పు లేకుండా డెబ్బై శాతం మంది ఐదేళ్ల లోపే మరలా బంధకాలలోనికి తిరిగివస్తారు.

మీ ఆర్థిక సహాయమును అందించుట ద్వారా బంధకములలో ఉన్న వారిని పూర్తిగా విడిపించుటలో సహాయం చెయ్యండి.

మీ పరిచర్య కొరకు కూడా మీరు ఈ వెబ్సైటులో పుస్తకములను కొనవచ్చు:

**howtobeachildofgod.com**

లాభములన్ని జైళ్ళ కొరకు ఎక్కువ పుస్తకములు కొనుటకు ఉపయోగించబడతాయి.

**ఈ పరిచర్యకు మీరు నేరుగా కానుకలు పంపవచ్చు:**
**prisonevangelism.com**

ఫేస్బుక్: @ Prison Evangelism, Inc. and @How to be a child of God

ఈ అడ్రెస్ కు మీ చెక్ ను కూడా పంపవచ్చు: ప్రిసన్ ఇవాంజిలిజం
PO బాక్స్ 571977
హూస్టన్, టెక్సాస్ 77257

కాపీరైట్ © 2019 డేవిడ్ హోవెల్
అన్ని హక్కులు ప్రత్యేకించబడినవి. ఈ పుస్తకములోని ఏ భాగామునైనా ఉపయోగించుటకు లేక ముద్రించుటకు డేవిడ్ హోవెల్ నుండి వ్రాతపూర్వక అనుమతి తీసుకొనవలెను.

విద్యా మరియు సువార్త ప్రకటన ఉద్దేశ్యముల కొరకు ఈ పుస్తకమును ఎక్కువ మోతాదులో కొనుగోలు చేయవచ్చు. అధిక సమాచారం కొరకు ప్రచురణకర్తను సంప్రదించండి.

డేవిడ్ హోవెల్
PO బాక్స్ 571977
హౌస్టన్, టెక్సాస్ 77257
davidhowell@aol.com
info@HowtobeaChildofGod.com
www.HowtobeaChildofGod.com

ఈబుక్ ను చదువుటకు మరియు విడియోను చూచుటకు

@ WWW.PRISONEVANGELISM.COM

వేరుగా సూచించబడితే తప్ప, లేఖన భాగములన్ని బైబిల్ సొసైటీవారి తెలుగు OV బైబిల్ వెర్షన్ నుండి సేకరించబడినవి.

ISBN: 978-0-578-14157-2

ఆర్ట్ డైరెక్షన్: జాన్ మాగి, హౌస్టన్, టెక్సాస్
JohnMageeDesign.com

ఉదాహరణలు: ర్యాండి రోజర్స్, ది ఉడ్ల్యాండ్స్, టెక్సాస్
artistguy@att.net

# పరిచయం

వాస్తవానికి క్రీస్తును మరియు మరియు ఆయన సిలువని గూర్చి మనము ఆరంభములోనే పూర్తి వివరణ ఇవ్వబడితే, మన క్రైస్తవ జీవితములోని మొదటి దినము నుండే మనము గొప్ప అనుభవమును కలిగియుండవచ్చు, అయితే పూర్తి వివరణ కొంత కాలము తరువాతే ఇవ్వబడుతుంది.

వాచ్మాన్ నీ, ది నార్మల్ క్రిస్టియన్ లైఫ్

ప్రభువుగా, దేవునిగా, రక్షకునిగా మరియు జీవితముగా యేసు క్రీస్తునందు మనము నమ్మకముంచినప్పుడు, మన చిత్తములను మరియు మన జీవితములను కూడా స్వాధీనము చేసుకోమని ఆయనను మనము కోరుచున్నాము. వాస్తవానికి ఆయన మన జీవితమవుతాడు. మనము మార్చబడతాము; కొన్నిసార్లు త్వరగా, కొన్నిసార్లు ఆలస్యంగా, కాని మార్పు ఎల్లప్పుడు జరుగుతుంది. స్వయంగా దేవుని ఆత్మ మనలో నివసించుటకు వచ్చి మనలను పరిపూర్ణులుగాను, సజీవులుగాను, సంపూర్ణులుగాను చేస్తాడు. మనము నమ్మి దేవునికి మన హృదయములను ఇచ్చినప్పుడు జీవితము మార్చబడుతుంది.


డేవిడ్ హోపెల్

దేవుడు పరలోకములో ఉండి భూమి మీదికి మనుష్య రూపములో వచ్చాడు.



ఫిలిప్పీ. 2:6-8, యోహాను 1:14, హెబ్రీ. 1:3, రోమా. 8:3b, యోహాను 10:30, కొలస్సీ. 1:15, కొలస్సీ. 2:9, హెబ్రీ. 2:11-17, మత్తయి 1:20-21

ఆయన అద్భుతమైన రీతిలో గర్భముదాల్చబడ్డాడు, కాని మనవలెనే ఒక స్త్రీ ద్వారా జన్మించాడు.



యేసు బాల్యము మరియు యౌవ్వన కాలములను అనుభవించి, ఒక వృత్తిని నేర్చుకొని, సమయము ఆసన్నమైనప్పుడు, ఆయన చేయుటకు వచ్చిన పరిచర్యను ఆరంభించి, మనందరికీ తనను తాను దేవునిగాను, రక్షకునిగాను బయలుపరచుకున్నాడు.




మత్తయి 3:13-17, మత్తయి 7:28-29, మార్కు 6:2-3, లూకా 2:40, లూకా 2:41-47, లూకా 2:52

భూమి మీదికి ఆయన వచ్చిన ఉద్దేశ్యము నెరవేరిన తరువాత,




ఆయనను సిలువవేయుటకు ఆయన అనుమతి ఇచ్చాడు. ఆయన అవమానించబడి, హింసించబడి సిలువకు మేకులతో కొట్టబడ్డాడు. మనము చేసిన తప్పిదములకు మీరు, నేను పరిహారమును చెల్లించకుండా ఉండుటకుగాను యేసు ఇంత ఘోరమైన మరణమును అనుభవించుటకు ఇష్టపడ్డాడు. ఆయన అనుభవించిన ఆ శ్రమను మనము గుర్తించాలని ఆయన ఆశించాడు. కేవలం



దేవునికి మాత్రమే తెలిసిన విధానములలో, యేసు క్రీస్తు మరియు బలి మరియు రక్తము మన పాపములను కడిగి మనలను పూర్తిగా శుద్ధిచేయగలదు. ఈ ప్రేమ కార్యము మనలను శుద్ధులనుగా చేసింది, తద్వారా దేవుడు యేసును చూచు విధముగానే మనలను కూడా ఆయన పిల్లలలో ఒకరిగా చూడగలడు.


మత్తయి 26:28-29, మత్తయి 27:57-61, రోమా. 5: 6, రోమా. 8:3, ఎఫెసీ. 1:7, హెబ్రీ. 2:14-15, హెబ్రీ. 9:22, 1 పేతురు 2:24, 1 యోహాను 1:7




ఆయనతో మనము వ్యక్తిగత అనుబంధము కలిగియుండుటకుగాను, మరియు మనకు తన నిత్యజీవ బహుమానమును ఇచ్చుటకుగాను యేసు వచ్చాడు. నిత్య జీవితము క్రీస్తు జీవితమైయున్నది. **దానికి ఆరంభములేదు మరియు అంతము లేదు.**

లూకా 24:1-7, లూకా 24:50-51, యోహాను 16:28, హెబ్రీ. 1:3

ఇందంతా ఎందుకు అవసరమైయుండెను? ఎందుకంటే దేవుడు మొదటి పురుషుడైన ఆదామును సృష్టించినప్పుడు, ఆయన అతనికి పరదైసులో అద్భుతమైన స్థలమునిచ్చాడు, కాని అతడు తన పరలోక తండ్రికి అవిధేయుడైయ్యాడు.




అప్పటి నుండి, మావునికి శరీరము మరియు ప్రాణము (వ్యక్తిత్వము) ఉండినవిగాని, దేవుని దృష్టిలో అతడు మరణించాడు. అతడు పరిపూర్ణుడైయుండక అతని కొరకు నిర్ణయించబడిన దేవుని ఆశీర్వాదములను అనుభవించలేకపోయాడు.

ఆది. 2:8-9, ఆది. 3:2-6, ఆది. 2:16-17, ఆది. 3:23, I కొరింథీ. 15: 45-46

ఆదాము కుటుంబ వరుసకు చెందిన మన తల్లిదండ్రులకు బిడ్డలముగా, ఏదేను తోటలో మనము ఆదాముతో కలసి ఆత్మీయముగా మరణించాము.



మనము ఆ వారసత్వము యొక్క భారమును మరియు భూమి మీదు జీవించు కాలములో మనము చేయు పాపములు మరియు భావోద్వేగముల యొక్క భారములను మోస్తున్నాము.

రోమా. 3:23, రోమా. 5:12, రోమా. 5:18a



ఒక రోజున, ఒక వ్యక్తి వచ్చి యేసును గూర్చిన వృత్తాంతమును, మన కొరకు మరణించుట ద్వారా ఆయన మనలను నిత్య మరణము నుండి రక్షించుటకు మరియు తన నిత్య జీవమును మనకు ఇచ్చుటకు వచ్చిన విధానమును వివరించాడు. యేసు మరణించి, మనకు ఒక మార్గమును, అనగా సంపూర్ణ క్షమాపణను అనుభవించు మార్గమును, షరతులులేని ప్రేమను, మరియు ఆయన ద్వారా నిత్య జీవ నిరీక్షణను అనుగ్రహించాడు.

యెహెజ్కేలు 36:26-27, అపొ. 4:12, రోమా. 5:9, 1 కొరింథీ. 15:57, 2 కొరింథీ. 5:18a, గలతీ. 1:15-16, ఎఫెసీ. 2:8-9, 1 తిమోతి 2:5-6

ఇప్పుడు ఆయనతో అనుబంధము ద్వారా మీరు మరియు నేను ఈ భూమి మీద మనము సమాధానమును మరియు అనంత జీవమును అనుభవించుటకుగాను యేసు వచ్చాడు. జీవిత సమస్యలను ఎలా ఎదుర్కోవాలో ఆయన మనకు చూపగోరుచున్నాడు. యేసు జీవించుటకు నిరీక్షణను మరియు నూతన మార్గమును అనుగ్రహించుచున్నాడు. మనము నడచు స్వాభావిక మార్గములు మనలను స్వార్థపరులనుగా చేసి, ఇబ్బందులలోనికి నేడతాయి. అవి సఫలము కాలేదు.



యోహాను 10:10, రోమా. 6:16, రోమా. 6:21, రోమా. 8:37, ఎఫెసీ. 2:14, ప్రకటన 3:20




దేవుని నుండి దూరము చేయబడిన యెడల మనము సమాధానమును అనుభవించలేము. ఎంపికలు, అనగా అనుదినము మనము తీసుకొను నిర్ణయములు, స్వార్థము మీద ఆధారపడియున్నవి మరియు అవి మనలను నిరుత్సాహమునకు గురిచేసి, దేవునితో సహవాసమును నుండి దూరము చేస్తాయి. మన పరలోకపు తండ్రితో సమాధానకరమైన అనుబంధమును కలిగియుండాలనే లోతైన వాంఛ మనకు ఉన్నదిగాని, మనము ఆత్మీయ అనుబంధము లేకుండా ఉంటాము. మన సొంత "ఉత్తమమైన ఆలోచనలు" మరియు సదుద్దేశములు మనలను ఈ కూపములోనికి నెట్టాయి.

ప్రసంగి 3:11, రోమా. 6:16, లూకా 1:78-79, యోహాను 16:33, రోమా. 5:1-2, రోమా. 8:6

దేవునికి మనకు మధ్య దూరమును పెంచు ఖాళీని పురించుటకు మనముప్రయత్నిస్తున్నాముమరియుఆయనతోఅనుబంధమును పునఃస్థాపించుటకు మార్గములను వెదకుచున్నాము. కాని ఏది పని చేయుటలేదు. కేవలం యేసు క్రీస్తు నందు నమ్మకముంచుట ద్వారా మాత్రమే మనము తండ్రియైన దేవునితో అనుబంధము కలిగియుండగలము.





సామెతలు 14:12, రోమా. 6:23, రోమా. 3:23



మన వర్తమాన, భూత, భవిష్యత్ కాలముల పాపముల కొరకు, తప్పిదముల కొరకు, స్వభావ లోపముల కొరకు మరణించిన యేసు ఈయనే. ఆయన రక్తము ద్వారా, మనము కడగబడి దేవుని ఎదుట సరియైన స్థానమును పొందగలము. తండ్రియైన దేవుని యొద్ద నుండి మనము సంపూర్ణ క్షమాపణను మరియు షరతులులేని ప్రేమను పొందగలము. ఆయన మరణము మరియు పునరుత్థానము ద్వారా, యేసు దేవునికి మానవునికి మధ్య ఉన్న ఖాళీని పూరించాడు. ఇందుమూలముగానే ఆయన లోక రక్షకుడైయున్నాడు.

యోహాను 3:16, I పేతురు 3:18, I తిమోతి 2:5-6, రోమా. 5:1

ఈ సత్యమును అంగీకరించు లేక తిరస్కరించు అవకాశం మనందరికీ ఉంది. ఈ సన్నివేశములను మనము నిజమైనవిగా అంగీకరించి దేవునిగా యేసుయందు నమ్మికయుంచినట్లయితే, యేసు కలిగియున్న హక్కులు మరియు హోదాలు అన్నిటితో మనము దేవుని పిల్లలము అవుతాము. మనము యేసు క్రీస్తుకు తోటి వారసులము మరియు ఆయనకు సహోదరి లేక సహోదరుడవుతాము. మీ చిత్తమును మరియు మీ జీవితమును సంపూర్ణముగా ఆయన చేతిలో పెట్టండి. ఇది అంత క్లిష్టమైన పని కాదు, కాని ఇప్పటి వరకు మీ జీవితములో ఇది అత్యంత కఠినమైన పని అయ్యుండవచ్చు. మీరు దేవుని వాగ్దానములను మరియు ఆయనతో సహవాసము ద్వారా కలుగు ఆనందమును నిజముగా అనుభవించాలని అనుకుంటే, మీ జీవితమును స్వాధీనము చేసుకోమని ఆయనను కోరండి. మీరు నిజాయితీగా చేస్తే, చిన్న ప్రార్థన కూడా సరిపోతుంది... ఎందుకంటే దేవుడు మీ హృదయమును చూస్తున్నాడు. ఈ సులువైన ప్రార్థన చేస్తూ మిమ్మును మీరు ఆయనకు సమర్పించుకోండి. మీరు నమ్మి విశ్వసించినట్లయితే ఇంత మట్టుకు సరిపోతుంది!



 ఎఫెసీ. 2:13, యోహాను 14:6, హెబ్రీ. 4:3, హెబ్రీ. 4:7

“పరలోకమందున్న తండ్రి, నన్ను నేను
నీకు సమర్పించుకొనుచున్నాను----నన్ను
మార్చి నీ చిత్తము నాలో జరిగించుము. నేను
నీ చిత్తము జరిగించునట్లు నా జీవితమును
స్వాధీనపరచుకొని నా స్వార్థపు మార్గములను
తొలగించుము. నీ శక్తి మరియు ప్రేమ ద్వారా
నేను సహాయము చేయవలసినవారికి
మాదిరిగా ఉండునట్లు నా పాపము మీద
నాకు జయమును అనుగ్రహించుము.
నీ జీవిత మార్గమునకు నన్ను నేను
సమర్పించుకొనుచున్నాను. నేను ఎల్లప్పుడు
నిన్ను నమ్మి నీ చిత్తము జరిగించనిమ్ము!
ప్రభువైన యేసు రమ్ము, వచ్చి నీ జీవితమును
నా ద్వారా జీవించుము. ఆమెన్.”



యేసు మరణించి, పాతిపెట్టబడి, మరణము నుండి తిరిగిలేచాడని మీ హృదయమునందు విశ్వసించి మీ నోటితో ఒప్పుకోండి. ఆయన శరీరధారియైన దేవుడైయున్నాడని నమ్మి దేవుని బిడ్డగాను, క్రీస్తు తోటివారసుడవ్వండి.

యోహాను 11:25-26, యోహాను 14:6-7, రోమా. 10:9, రోమా. 10:13, 1 కొరింథీ. 6:17, ఎఫెసీ. 1:5-8, ఎఫెసీ. 2:8-10, కొలస్సీ. 2:6-7, 1 యోహాను 5:12-13


మీరు దేవుని ఆత్మను స్వీకరించినప్పుడు, మీరు సంపూర్ణులుగాను దేవునిలో సజీవులుగాను అవుతారు.

మీ జీవితములోనికి రమ్మని యేసు క్రీస్తును మీరు ఆహ్వానించినప్పుడు, ఆదాములో మీ భూలోక కుటుంబ వారసత్వము నుండి మీరు క్రీస్తులో నిత్య జీవములోనికి, **అనగా మునుపటి కాలములో నిత్యము ఉన్న మరియు భవిష్యత్తులో నిత్యముండు జీవితములోనికి** మార్చబడతారు. మీరు సిలువ మీదికి బదిలీచేయబడతారు మరియు మీ పాత జీవితము క్రీస్తుతో కలసి మరణిస్తుంది.



రోమా. 5:18-19, రోమా. 8:1-2, 1 కొరింథీ. 15:22, గలతీ. 5:24, ఎఫెసీ. 1:13-14, ఎఫెసీ. 3:14-15, 1 పేతురు 1:18-19




మీరు ఆయనతో ఏకమైయ్యారు. మీరు క్రీస్తుతో ఐక్యపరచబడ్డారు అమరియు అది ఎన్నటికిని మార్పు చెందదు. యేసు మీలో మరియు మీరు ఆయనలో ఇప్పుడు జీవించుచున్నారు. ఆయన వెళ్లు ప్రతి చోటికి మీరు వెళ్తారు. మీరు వెళ్లు ప్రతి చోటికి ఆయన వెళ్తాడు.

యోహాను 14:20, రోమా. 6:6, గలతీ. 2:20, గలతీ. 4:4-7,
గలతీ. 5:24, ఎఫెసీ. 1:11, కొలస్సీ. 2:10

మీ “పాత స్వభావము” యేసుతో సిలువ మీద మరణించినప్పుడు, మీరు ఆయనతో కూడా పాతిపెట్టబడియున్నారు. క్రీస్తు ద్వారా మీ నూతన ఆత్మీయ వ్యక్తిత్వము వెలుగులోనికి వస్తుంది మరియు ఆయనతో కూడా పరలోక స్థానములకు ఆరోహణమవుతుంది. బలహీనతలు, పాపభారము, పాపములు మరియు అవమానముల మూటను మీరు విడిచిపెడతారు. మీరు క్రీస్తులో ఉన్నారు మరియు ఆయన మీలో ఉన్నాడు.

మీరు మీ పాత జీవితమును విడచి నూతన జీవితమును పొందుతారు. ఇప్పుడు మీలో దేవుని ఆత్మ నివసించుచున్నాడు మరియు మీ మానవ ఆత్మ దేవునితో జీవములోనికి పునరుద్ధరించబడింది. మీరు క్రీస్తులో ఉన్నారు మరియు నిత్య జీవము వైపుకు గొప్ప ప్రయాణములో ఉన్నారు. మీరు తిరిగి జన్మించారు!



యోహాను 3:6, యోహాను 11:25-26, రోమా. 5:5, రోమా. 6:4-6, రోమా. 8:10, కొలస్సీ. 2:12-14, కొలస్సీ. 3:1-3, ఎఫెసీ. 1:13b, ఎఫెసీ. 2:6



మీరు మీ ప్రార్థనలో నిజాయితీ కలిగియుంటే, మీరు నూతన కుటుంబములో అనగా దేవుని కుటుంబములో సభ్యులైయున్నారు. తండ్రియైన దేవుడు మనందరినీ తన పిల్లలుగా దత్తతు తీసుకుంటాడు మరియు మన అన్నయైన యేసుతో మనము తోటి వారసులమవుతాము. ఆయన కుటుంబములో సభ్యులుగా ఆయన మిమ్ముని షరతులు లేకుండా అంగీకరించుచున్నాడు మరియు ప్రేమించుచున్నాడు.

కీర్తనలు 16:11, రోమా. 5:11, రోమా. 8:15-17a, 2 కొరింథీ. 5:17, ఫిలిప్పీ. 3:20a, హెబ్రీ. 2:11-12, ప్రకటన 21:2

క్రీస్తు మోసిన పాప భారములతో పాటుగా మీ పాత స్వభావము సిలువ మీద మరణించింది.మీరుఇకపాపములు,వ్యసనములు,మరియుమనుష్యులయొక్క ఇతర స్వార్థపు మార్గములకు బానిసలైయుండవలసిన అవసరము లేదు కాబట్టి మీరు ఉపసమనమును పొందవచ్చు. మీరు క్రీస్తునందు మరణించియున్నారు మరియు సాతాను ఉపయోగించు మరణము అను ఆయుధము నిష్ప్రభావముగా చేయబడినది కాబట్టి మరణము మిమ్ముని భయపెట్టదు.



ఈ నూతనమైన నిత్య జీవము ద్వారా నూతన ధైర్యము మరియు నూతన సాహసము వస్తాయి. మరణమునకు ఇక మీ మీద ప్రభావముగాని, అధికారముగాని లేదు. మనము మోసము చేసి, దొంగిలించి, అబద్ధములు చెప్పి మరియు అనేక ఇతర కార్యముల ద్వారా చేసిన పాపముల కొరకు క్రీస్తు మరణించాడు. మన పాపపు స్వభావమును విడిచిపెట్టుటకు మనము ఆయనతో కూడా మరణించాము. మనకు నచ్చిన విధముగా లేక దేవునికి నచ్చిన విధముగా కార్యములను చేయుటకు నిర్ణయించుకొను స్వాతంత్ర్యము మనకు ఉన్నది. యేసు క్రీస్తు ద్వారా దేవుని సంరక్షణలోనికి మన జీవితములను మరియు మన చిత్తములను ఇచ్చివేయుటకు ముందు మనము ఈ నిర్ణయించుకొను స్వాతంత్ర్యము లేదు.


రోమా. 6:11-13, రోమా. 8:1-2, రోమా. 8:15-17a, గలతీ. 5:16,
కొలస్సీ. 2:6-7, 2 తిమోతి 1:7, హెబ్రీ. 2:14-15



మన శరీరములు మరియు ప్రాణములు---మన వ్యక్తిత్వములు ---ఇప్పటికీ భూమి మీద జీవించుచున్నవి కాబట్టి, ఈ సత్యమును పూర్తిగా అర్థము చేసుకొనుట మనకు కష్టముగా ఉండవచ్చు. అయితే ఇప్పుడు క్రీస్తు ఆత్మ మనలో నివసిస్తుంది మరియు మనము ఆత్మీయ జీవులమైయున్నాము. దేవుడు మనకు ఇవ్వాలని కోరుచున్న సంపూర్ణ జీవితమును మనము జీవించగోరితే, మనము విశ్వాసముతో ఈ సన్నివేశములను అంగీకరించాలి. మీ ఆలోచనను మార్చుకొని, మీరు ఎవరు మరియు ఎక్కడ ఉన్నారు అను విషయమును సమీక్షించుకోండి. మీ తండ్రితో పరలోకమందున్న విషయముల మీద మీ మనస్సును నిలుపుకోండిగాని, భూమి మేదేహ మన అనుదిన జీవితాలలో ఎదురైయ్యే చెత్త మీద కాదు. దేవుని కుటుంబములో ఉంటూ మీరు స్వచ్ఛమైన ఆనందమును అనుభవిస్తారు. మీ పాత స్వభావము మరణించింది మరియు యేసు క్రీస్తులో మీరు నూతన జీవితమును పొందుకున్నారు. ఇది పూర్తిగా ఒక క్రొత్త ఆలోచనా విధానమైయున్నది. మీరు మార్పు పొందుచున్నారు!

రోమా. 8:5-6, రోమా. 12:2, 1 కొరింథీ. 2:16, ఎఫెసీ. 2:6, ఫిలిప్పీ. 2:5, ఫిలిప్పీ. 3:20a, ఫిలిప్పీ. 4:6-8, కొలస్సీ. 3:1-3, 2 తిమోతి 1:7

మన స్వాస్థ్యము అయితే మన భౌతిక తల్లిదండ్రులు మరియు ఆదాములోనైనా ఉండాలి లేక దేవుని కుటుంబములోనైనా ఉండాలి. వేరే ఎంపికలు లేవు. యేసు క్రీస్తునందు విశ్వాసముంచకుండా, మనమంతా ఆదాములోనే మిగిలిపోతాము.



వారు ఒక పాదమును ఆదాము వారసత్వము మీద (లేక మన భూలోక కుటుంబము ఉన్న లోకము మీద) ఉంచి మరొక పాదమును దేవుని కుటుంబములో ఉంచవచ్చని చాలామంది విశ్వాసులు ఆలోచన చేస్తారు. ఫలితంగా అంతరంగ సంఘర్షణను, ఆత్మీయ అలజడిని అనుభవిస్తారు. సరియైన నిర్ణయములను తీసుకొనుటలో విఫలమగుట మనలను సందిగ్ధులుగాను దేవుడిచ్చిన విజయమును పొందలేనివారిగాను చేస్తుంది.

మత్తయి 7:13-14, రోమా. 6:16, రోమా. 7:14-25, రోమా. 8:1-2, 1 కొరింథీ. 15:22, గలతీ. 5:16, ఫిలిప్పీ. 3:20

దేవుడు ముగ్గురు పురుషమూర్తులుగా ఉన్నట్లే (తండ్రి, కుమారుడు, మరియు పరిశుద్ధాత్ముడు), మనము కూడా మూడు కోణములను కలిగియున్నాము. ప్రకృతికి సంబంధించిన మన శరీరములలో మన భావనల ద్వారా మనము నివసిస్తాము. మనకు ప్రాణములు ఉన్నాయి, వాటిలో మన మనస్సు, చిత్తము మరియు భావోద్వేగాలు ఉన్న మన వ్యక్తిత్వములు ఉన్నాయి. ఆయనతో సిలువ మరణము, సమాధి, మరియు పునరుత్థానమును అనుభవించుట ద్వారా యేసుయందు మన నమ్మకము మరియు ఆయనను గూర్చిన జ్ఞానము ఉత్తేజపరచబడిన ఆత్మగా మనము ఉన్నాము. మన ఆత్మీయ కోణము దేవునితో అనుబంధపరచు మనలోని భాగమైయున్నది.



ఆది. 2:7, మత్తయి 3:13-17, యోహాను 3:6, రోమా. 8:10, 1 కొరింథీ. 3:16 -18, 1 థెస్స. 5:23 -24, హెబ్రీ. 4:12

యేసు క్రీస్తుకు సంపూర్ణముగాను పూర్తిగాను సమర్పించుకొనుట మన పాత్ర అయ్యున్నది. మనయందు మరియు మన ద్వారా తన జీవితమును జీవించి భూమి మీద ఆయన ఉద్దేశ్యమును నెరవేర్చుట ఆయన ఆశ అయ్యున్నది.



మనము అక్షరాల క్రీస్తు శరీరమైయున్నాము మరియు ఇతరుల యొద్దకు చేరుటకు మరియు కుటుంబమును వ్యాపింపజేయుటకు మనలో ప్రతి ఒక్కరిని ఆయన ఉపయోగించగోరుచున్నాడు. దేవుని కుటుంబములోనికి మీకు స్వాగతం. మీరు నూతన సృష్టి అయ్యున్నారు! పాత స్వభావమునకు “గుడ్-బై” చెప్పి, యేసు క్రీస్తు మీలో నివసించు నూతన స్వభావమునకు “స్వాగతం” పలకండి.

రోమా. 6:11-13, రోమా. 8:10, రోమా. 12:1, రోమా. 12:4-5, 1 కొరింథీ. 3:16, 1 కొరింథీ. 6:19-20, 2 కొరింథీ. 5:16-21, ఎఫెసీ. 4:21-24, ఫిలిప్పీ. 2:5-8, కొలస్సీ. 1:27, 1 యోహాను 3:1-3, 1 యోహాను 3:9-10, 1 యోహాను 5:18-19

దేవుని బిడ్డగా మరియు యేసుకు తోటి-వారసునిగా, మనము ఆయనతో స్వాస్థ్యమును పంచుకొనుట ఆరంభిస్తాము మరియు సంపూర్ణ జీవితము యొక్క తళుక్కును చూస్తాము. మీలో ఆయన నూతన ఆత్మ ఉండుట ద్వారా, ఆయనను మీరు అనుసరించునట్లు మీరు దేవుని మార్గములను గూర్చి మరిఎక్కువగా నేర్చుకొనుటకు ఇష్టపడతారు. దేవుడు తనను తాను తన కుమారుడైన యేసులో పరిపూర్ణముగా బయలుపరచుకున్నాడు. కాబట్టి ఆయనను గూర్చి వీలైనంతగా నేర్చుకోండి. ఒక బైబిలు తెచ్చుకొని యేసు జీవితము ఉన్న క్రొత్త నిబంధనను చదవండి. యోహాను సువార్తతో ఆరంభించుట ఇంకా మంచిది. పాత నిబంధనలోని ఆదికాండములో ఉన్న మొదటి పన్నెండు అధ్యాయములు ఇదంతా ఎలా ఆరంభమైనదో వివరిస్తాయి. ఈ పుస్తకము చివరిలో ఇవ్వబడిన వాక్యభాగములను మీ బైబిలులో చూడండి లేక ప్రతి పేజీలో చెప్పబడిన మాటలను మరింత స్పష్టముగా అర్థము చేసుకొనుటకు ఈ పుస్తకము యొక్క రెఫెరెన్సు భాగములో ఉన్న బైబిలు వచనములను చదవండి.



- మీ నూతన తండ్రితో ప్రార్థనలో అనుదినము మాట్లాడండి. మీ క్రొత్త జీవితము మరియు క్రొత్త కుటుంబమును బట్టి ఆయనకు కృతజ్ఞత తెలపండి. ఒక స్నేహితునితో మాట్లాడునట్లు, ఆయన మీ ప్రక్కనే కూర్చున్నాడు అన్నట్లు ఆయనతో సన్నిహితముగా, మనస్సు విప్పి మాట్లాడండి. ఒక అన్నగా అనుబంధము కలిగియుండగల యేసును పోలిన విధముగా ఆయనను ఊహించుకోనండి.
- బైబిలు చదవండి. ఇప్పుడు మీలో నూతన ఆత్మ ఉన్నది కాబట్టి, దేవుని ఆత్మ మీలో ఉన్నాడు కాబట్టి, లేఖనములోనికి మాటలకు నూతన అర్థమును మీరు పొందుతారు. బైబిలు లేఖనము దేవుని వాక్యమైయున్నది మరియు మీ నూతన తండ్రి మీతో మాట్లాడుచున్నాడు. మీరు ఊహించినదాని కంటే ఎక్కువగా ఆయన మిమ్మును ప్రేమించుచున్నాడు.
- ఒక సంఘమును, సహవాసమును మరియు/లేక బైబిల్ స్టడీ కూడికను కనుగొనండి, అక్కడ మీరు విశ్వాసములో ఎదుగుచుండగా మీరు ఇతరులను కలుసుకోవచ్చు మరియు సమర్పణ కలిగియుండవచ్చు. మీ పరలోకపు తండ్రి ఇతర విశ్వాసుల ద్వారా మీతో తరచుగా మాట్లాడగలడు.
- మీరు యేసుకు సమర్పించుకున్న వెంటనే నీటి బాప్తిస్మము పొందవలెను. ఇది అనుకరణ, విధేయత మరియు ఆయనతో గుర్తించుకొను కార్యమైయున్నది.
- క్రైస్తవ జీవితములో మీకు శిష్యరికమును నేర్పగల లేక మీకు గురువుగా ఉండి మీకు అనేక విషయములను నేర్పు మరియు మీ ఆరాతీయు ఒక వ్యక్తిని కనుగొనండి.
- యేసునందు మీ నూతన విశ్వాసము మరియు నమ్మకమును గూర్చి ఇతరులకు తెలపండి.
- ఒక బైబిలును కొనుక్కోండి. బైబిలు సొసైటీ వారి తెలుగు OV బైబిలును మేము ప్రతిపాదిస్తాము.
- దేవుడు మీ ఆత్మీయ యాత్రను దీవించునుగాక.

యెహోషువ 1:8, మత్తయి 3:13-17, మత్తయి 7:7-8, మత్తయి 10:32, యోహాను 14:13-14, యోహాను 15:7, ఫిలిప్పీ. 4:6-7, హెబ్రీ. 4:12, యాకోబు 5:15-16, 1 యోహాను 1:9


మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును,
అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని
చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి
నూతనమగుటవలన రూపాంతరము పొందుడి.

రోమా 12:2



నేను జీవించుచున్నాను గనుక మీరును జీవింతురు. నేను నా తండ్రియందును, మీరు నాయందును, నేను మీయందును ఉన్నామని ఆ దినమున మీరెరుగుదురు.


యోహాను 14:19b-20



మనము ఆయనతో సిలువవేయబడియున్నాము, ఆయనతో పాతిపెట్టబడియున్నాము, మరియు ఇప్పుడు ఆయనతో కూడా దేవుని సన్నిధిలో కూర్చొనియున్నాము.



క్రీస్తుయేసునందు ఆయన మనకు చేసిన ఉపకారముద్వారా అత్యధికమైన తన కృపామహదైశ్వర్యమును రాబోవు యుగములలో కనుపరచునిమిత్తము, క్రీస్తుయేసునందు మనలను ఆయనతోకూడ లేపి, పరలోకమందు ఆయనతోకూడ కూర్చుండబెట్టెను. ఎఫెసీ. 2:6, 7.



నేను క్రీస్తుతోకూడ సిలువ వేయబడియున్నాను;
ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు
జీవించుచున్నాడు. నే నిప్పుడు శరీరమందు
జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, నా కొరకు
తన్నుతాను అప్పగించుకొనిన దేవుని కుమారుని
యందలి విశ్వాసమువలన జీవించుచున్నాను.


గలతీయులకు 2:20

## ఇప్పుడు మీరు దేవుని బిడ్డ అయ్యారు కాబట్టి. . .

దేవుని యొక్క నూతనమైన బిడ్డగా, ఆయన కుమారుడు లేక కుమార్తెగా ఉండే హక్కులన్నిటిని మీరు పొందుకున్నారు. మీరు ఆయనతో సహవాసము చేయవచ్చు, ఆయనను తండ్రి అని పిలువవచ్చు, ఆయన ఒడిలో కూర్చోవచ్చు, మీ హృదయమును ఆయన ఎదుట ధారపోయవచ్చు, మరియు సామాన్యముగా చెబితే మిమ్ముమను ప్రేమించు తండ్రిగా, భాగస్వామిగా, స్నేహితునిగా, సమకూర్చువానిగా మరియు నమ్మదగినవానిగా ఆయనను మీరు కలిగియుండవచ్చు. ధన్యతలతో పాటు కొన్ని బాధ్యతలు కూడా ఇవ్వబడినవి మరియు వీటిలో కొన్నింటిని తరువాత కొన్ని పేజీలలో వివరిద్దాము. మీరు క్రీస్తును పొందుకున్న వెంటనే ఈ విషయమును వెళ్లి మరొకరికి చెప్పునట్లు మీకు ఉపదేశము ఇవ్వబడినది.

**మనుష్యులయెదుట నన్ను ఒప్పుకొనువాడెవడో పరలోకమందున్న నా తండ్రి యెదుట నేనును వానిని ఒప్పుకొందును. మత్తయి 10:32**

సమస్య ఏమిటంటే, దీనిని ఎలా చేయాలో మనకు నేర్పించబడలేదు, కాని ఈ ప్రక్రియ తరువాత కొన్ని పేజీలలో ఉన్న మీ కథను ఎలా చెప్పాలి అను భాగములో వివరించబడింది. ఇక్కడ ఇష్టత కీలకమైనదిగా ఉన్నది, మరియు మీ చిత్తమును మరియు మీ జీవితములను స్వాధీనము చేసుకోమని మీరు యేసుకు ప్రార్థించి ఆయనను అడిగినప్పుడు మీరు నిజాయితీగా ఉండియుంటే ఈ పని చాలా సరళముగాను, సులువుగాను ఉంటుంది. ఆయన ప్రస్తుతము మీయందు ఉండి మీరు ఆలోచించు, నిర్ణయించు మరియు భావించు విధానములో మార్పులను కలిగించుచున్నాడు. **నేను గ్రుడ్డివాడనైయుండి ఇప్పుడు చూచుచున్నాను (యోహాను 9:25)** అనునంత సులభంగా ఈ పని ఉన్నది. మీరు మీ కథను చెప్పునప్పుడు, మీరు విధేయులై దేవుడు మీ యొద్ద నుండి ఆశించుచున్న కార్యములను చేస్తున్నారు. మీరు మీ క్రొత్త జీవితమును ఆరంభించుచున్నారు. జ్ఞాపకముంచుకోండి, దీనిని మీరు కాదు, మీయందున్న క్రీస్తు చేయుచున్నాడు, కాబట్టి ఇష్టపూర్వకముగా ఆయన మాట్లాడుటకు అనుమతి ఇవ్వండి.



## . . . దీనిని ఇతరులతో పంచుకోండి!

ఇతరులకు యేసు క్రీస్తును గూర్చి చెప్పి, దేవుని రాజ్యమును విస్తరింపజేయు ఆజ్ఞ కూడా మనకు ఇవ్వబడినది. **(నశించినదానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెను. లూకా 19:10).** మీరు క్రీస్తు శరీరమైయున్నారు మరియు తరువాత కొన్ని పేజీలలో ఉన్న సూచనలను అనుసరించి దీనిని మీరు చేయవచ్చు. అందుబాటులో ఉండుట కీలకమైయున్నది. ఇతరులకు కూడా ఈ సువార్తను పంచుటకుగాను యేసు క్రీస్తు మీ ద్వారా ఆయన జీవితమును జీవించుటకు మీరు ఆయనకు అందుబాటులో ఉండాలి. బయటకు వెళ్లి అనామకులతో మాట్లాడమని ఆయన మిమ్ము్మను కోరుటలేదుగాని, మీరు అనుదినము కలుసుకొనువారు, మీరెరిగినవారితో సువార్త పంచుకోమని ఆయన కోరుచున్నాడు. ఆయన వారిని ముందుగానే నిర్ణయించుకున్నాడు మరియు మీరు ఒక వ్యక్తికి యేసును గూర్చి చెప్పాలి అని ఊహించుకున్నప్పుడు, క్రీస్తు మనస్సుతో మేరు ఆలోచించుట ఆరంభించుచున్నారు. ఎలా సాక్ష్యమివ్వాలి అను భాగము ఒకరిని యేసు క్రీస్తులోనికి మరియు దేవునితో సమాధానపడుటలోనికి ఏ విధంగా నడిపించాలో బోధిస్తుంది. ఈ సూచనలు అంత కష్టమైనవి కావు. మీరు చేయవలసినది ఏమనగా యేసు క్రీస్తు మీ జీవితముల ద్వారా జీవించుటకు ఇష్టపూర్వకముగా అనుమతిని ఇచ్చుటయే.



**అన్నిటికంటె ముఖ్యముగా మనుష్యులందరికొరకును రాజులకొరకును అధికారులందరికొరకును విజ్ఞాపనములును ప్రార్థనలును యాచనలును కృతజ్ఞతాస్తుతులును చేయవలెనని హెచ్చరించుచున్నాను. 1 తిమోతి 2:1, 2**




నేను
గ్రుడ్డివాడనైయుండి
ఇప్పుడు
చూచుచున్నాననెను.
యోహాను 9:25


# మీ కథను చెప్పుట ఎలా

## వ్యక్తిగత జీవిత సాక్ష్యము ద్వారా క్రైస్తవ సాక్ష్యము

వ్యక్తిగత సువార్త ప్రకటనలో మీరు యేసు క్రీస్తును గూర్చి తెలుసుకొనిన మరియు ఆయనయందు విశ్వాసముంచిన విధానమును గూర్చి వ్యక్తిగత సాక్ష్యమిచ్చుట మొదటి అడుగైయున్నది. రెండు రకముల వ్యక్తిగత సాక్ష్యములు ఉన్నాయి. ఒకటి చారిత్రికమైనది, అనగా యేసు క్రీస్తును మీ ప్రాణమునకు ప్రభువుగాను, దేవునిగాను మరియు రక్షకునిగాను అంగీకరించక మునుపు, అంగీకరించినప్పుడు మరియు అంగీకరించిన తరువాత మీ జీవితము ఎలా ఉన్నదో తెలియజేయుట. రెండవది అంశాత్మక సాక్ష్యము, అనగా మీ రక్షణ సన్నివేశమును తెలియజేసి, ఆ తరువాత ఏమి జరిగిందో తెలుపుట. ఇది బాల్యములోనే క్రీస్తును నమ్మి మారుమనస్సు పొందిన తరువాత తన జీవితమును ఎలా ఉన్నదో తెలుపగోరువారి కొరకైయున్నది. మరొక ఉదాహరణ, ఒక వ్యక్తి తన జీవిత కాలమంతా తాను క్రైస్తవుడైయున్నాడని నమ్మి, తరువాత వాస్తవానికి అతడు దేవుని యెరిగియుండలేదు అని గుర్తించి సమర్పించుకొని, మారుమనస్సుపొందుట. *మీరు మరియు మీ ఎదుట వారు సామాన్యముగా కలిగియున్న పోలికలను ప్రస్తావిస్తూ సాక్ష్యమును ఆరంభించండి; ఒకే ఊరు, ఒకే పని, ఒకే విద్యాలయం, మొ. మీ ఇద్దరికి ఆసక్తిని కలిగించు కొన్ని విషయములను గుర్తించండి.*

## పరిస్థితి ఎలా ఉండేది

మీ కథను చెప్పునప్పుడు, మీ జీవితములో మీరు ఆలోచించు మరియు నడచుకొను విధానములో మార్పును తీసుకొనివచ్చునట్లు పురికొల్పిన పరిస్థితులను క్లుప్తంగా జ్ఞాపకము చేసుకోండి. మనమంతా మన జీవితములలో పశ్చాత్తాపపడు విధముగా కొన్ని తప్పుడు నిర్ణయాలను మరియు సరికాని ఎంపికలను చేసియుంటాము మరియు వాటిని మరలా చేయుటకు ఇష్టపడము. మరొకసారి వాటిని సరిచేసుకునే అవకాశం దొరికితే ఎంత బాగుంటుందో. కొన్నిసార్లు, కొన్ని వరుస సన్నివేశములు కావచ్చు లేక మరికొన్నిసార్లు ఒక పెద్ద తప్పు లేక ఊహించని సన్నివేశము మన జీవితములను కదిల్చియుండవచ్చు. పరిస్థితి ఏమైనప్పటికీ, మన క్రియలు లేక స్వభావము వలన కలుగు పరిణామాలు మనలను నాశన మార్గములో నడిపించుటకు మాధ్యమాలుగా ఉన్నాయి. అట్టి పరిస్థితిలోనే మీరు ఆ విధముగా ఇక కొనసాగలేరని, మార్పు జరగాలని, లేని పక్షమున తీవ్ర పర్యవసానాలు ఎదురవుతాయని గుర్తిస్తారు. మీరు పరిణామాలను అనుభవించుచున్న పరిస్థితికి కూడా వెళ్లిపోయియుండవచ్చు. మనమిక మన శక్తి మీద ఆధారపడి ముందుకు సాగలేము అనే పరిస్థితికి జీవిత ప్రయాణములో మనమంతా ఏదోఒక సందర్భములో చేరుకుంటాము. మన సొంత శక్తి పరిస్థితులను మార్చలేకపోతుంది. నిజమైన దేవుడు ఎవరో గుర్తించి, మన సొంత శక్తితో ప్రయత్నించుటను మనము మానుకోవాలి.



## ఏమి జరిగింది

మనలను మనము తగ్గించుకొని, మనము లోకమునకు స్వాములము కాదని గుర్తించినప్పుడు, మన ముందు ఉన్న వికల్పములను చూచుట ఆరంభిస్తాము. అద్భుతమైన మరియు వింతయైన మార్గములలో ఒక ప్రకటించువాడు ప్రత్యక్షమవుతాడు, అతడు దేవునితో ఉత్తమమైన నిత్య జీవితమును గూర్చి, ఆయనతో సమాధానపడుటను గూర్చి ప్రకటిస్తాడు. అతడు ఒక స్నేహితుడు కావచ్చు లేక బంధువుగాను లేక ఒక చిన్న బిడ్డ కావచ్చు, సహోదరి లేక సహోదరుడు కావచ్చు.




సంఘములో జరుగు బైబిలు స్టడీకి వెళ్లమని అతడు మిమ్ము్మను ఆహ్వానించవచ్చు. అతడు మీకు సాక్ష్యమిచ్చి (అతని సొంత వ్యక్తిగత సాక్ష్యము ద్వారా), మీ సమస్యలను అధిగమించుటకు ఆధ్యాత్మిక మార్గమును ఎంచుకోమని మీకు సూచించవచ్చు, ఉదాహరణకు ముందుగా యేసును వెదకి మునుపటి వలె ముందుకు కొనసాగుటకు మీ యొద్ద శక్తి లేదని ఒప్పుకొనుట వంటివి. అయితే




మీరు దేవుని వెదకుచుండగా ఏదో మీ దృష్టిని ఆకర్షిస్తుంది మరియు మీరు మీ జీవితమును సమర్పించుకొని క్రొత్త జీవిత విధానమును అంగీకరించుటకు సిద్ధపడతారు. మీరు దేవుని బిడ్డగా మారాలనుకుంటారు మరియు అలా అగుటకు అన్ని విధానములను పాటించాలని ఆశపడతారు. ఇలా మీకు జరుగుతుంది. మీరు ప్రభువైన యేసు క్రీస్తును నమ్మి మీ చిత్తమును మరియు మీ జీవితములను స్వాధీనము చేసుకోమని కోరతారు. క్రొత్త జీవితము ఆరంభమైయ్యింది.

## ఇప్పుడు ఎలా ఉంది


మీరు దేవుని బిడ్డ అయ్యారు, తిరిగి జన్మించిన విశ్వాసి అయ్యారు. ప్రభువైన యేసు క్రీస్తును మీ ప్రభువుగాను, దేవునిగాను, రక్షకునిగాను మరియు జీవితముగాను నమ్ముట మరియు ప్రేమించుట ఆరంభించారు. మీ జీవితము మారిపోయింది మరియు మీరు క్రొత్త వైఖరితోను, క్రొత్త విలువలతోను ముందుకు సాగుతున్నారు. ఇప్పుడు మీరు మీ పరలోకపు తండ్రికి జవాబుదారులైయున్నారు. ఈ భాగములో మీరు మీ జీవితము మార్చబడిన విధానమును మరియు మీ ఆలోచన మరియు వ్యక్తిత్వము పరివర్తన చెందిన విధానమును జ్ఞాపకము చేసుకుంటారు. జీవితములోని కష్టములతో వ్యవహరించుటకు దేవుని కృప మిమ్మును ఎలా బలపరచుచున్నదో మరియు మీరు సరియైన పని చేయునట్లు దేవుని ఆత్మ మిమ్మును ఎలా పురికొల్పుచున్నాడో మరియు మీరు సరికాని మార్గములో ప్రయాణించుచున్నప్పుడు ఆయన మిమ్మును ఎలా సరిచేయుచున్నాడో మీరు వివరించగలుగుతారు. ఈ భాగములో మీరు మంచి మరియు చెడు రెంటిని వివరించవచ్చు. ఎల్లప్పుడూ మంచే జరగదు అని మనకు తెలుసు కదా. మీయందున్న క్రీస్తు కార్యము చేయుచున్నారు మరియు మీరు మార్పు పొందుచు ఉన్నారు అనునది ప్రాముఖ్యమైన విషయము.





# తరువాత ఏంటి



ఇక్కడ నుండి మనము క్రీస్తులో ఎదుగుతాము. కొన్నిసార్లు మార్గము ఒడుదిడుకులతోను, గుంటలతోను నిండియుంటుంది, కాని మనకు ఎదురైయ్యే సమస్యలను మరియు ఇబ్బందులను అధిగమించుటకు మన యొద్ద నూతన పరికరములు ఉన్నాయి. మనకు మార్గమును చూపుటకు మరియు పురాతన జీవితములోని సరికాని నిర్ణయాలను తీసుకొనకుండా మనలను కాపాడుటకు పరిశుద్ధాత్మ ద్వారా మనము దేవుని శక్తిని కలిగియున్నాము. మనము బైబిలు అధ్యయనం చేసి, క్రీస్తు మార్గములను మరియు పద్ధతులను నేర్చుకొనుట ద్వారా క్రీస్తును అనుకరించుటను నేర్చుకుంటాము. క్రీస్తు మరణించినప్పుడు, మన పాత స్వభావము ఆయనతో కూడా మరణించింది అని, ఇప్పుడు మనము నూతన సృష్టి అయ్యున్నామని మనము గ్రహించగలుగుతాము మరియు అర్థము చేసుకుంటాము. యేసు క్రీస్తు మనలో నివసిస్తాడని తెలుసుకొని మనము దానిని అర్థము చేసుకోవాలి మరియు మనము రక్షింపబడి ఆయన పోలికలోనికి మార్చబడుచుండగా ఈ ముఖ్యమైన సత్యమును అనుసరించాలి. మీరు క్రైస్తవునిగా పరిపక్వత చెందుతుండగా మీరు పునరుత్థానుడైన రక్షకుని అనుకరించుట ఆరంభిస్తారు. సజీవుడైన దేవుడైన యేసు క్రీస్తు మీలో మరియు మీ ద్వారా తన జీవితమును జీవించుటకు వెదకుచున్నాడు అని మీరు గ్రహిస్తారు. మరియు ఆయనకు చెందిన, అనగా దేవుని బిడ్డలైన మీ ద్వారా ఆయన తన చిత్తములను నెరవేర్చుతాడు. మీరు మీ మునుపటిని విడచి ఆయనను అనుసరిస్తూ క్రీస్తును పోలిని విధముగా మారిపోతున్నారు.








కీర్తనలు 40:3, యోహాను 9:25, యోహాను 12:17, కొలస్సీ. 4:5-6, 1 థెస్స. 1:6-8, 1 పేతురు 3:15, ప్రకటన 12:11, ప్రకటన 19:10



## ఎలా సాక్ష్యమివ్వాలి

**అవిశ్వాసులను యేసు క్రీస్తుతో పరిచయం చేయుటకు సూచనలు.**

అవిశ్వాసులను యేసు క్రీస్తుతో పరిచయం చేయుటకు సూచనలు. సిలువ సందేశమును తెలియజేయుటకు ఈ క్రింది పది సూచనలు ప్రభావవంతమైన సాధనములుగా ఉన్నాయి. ఈ నిర్దేశనములను జాగ్రత్తగా అనుసరించిన యెడల మీరు సఫలమవవుతారు. మీరు ప్రభావవంతమైన విత్తువారిగాను మరియు ఆత్మలను గెలచువారిగాను అవుతారు. ఏది ఏమైనా, మీరు దేవుని రాజ్య వ్యాప్తిలో పాలుపంచుకుంటారు మరియు మీరు ఉనికిలో ఉండుటకు అది ప్రధానమైన కారణమైయున్నది.

• **పదిమందిని గూర్చి ఆలోచించండి.** వీరు మీ స్నేహితులు కావచ్చు, బంధువులు కావచ్చు, ఆప్తులు కావచ్చు లేక మీ వ్యాపారంలో లేక అనుదిన జీవితములో బజారులో, ఆటలలో మరియు పని చేయు స్థలములో కలిసే వ్యక్తులు కావచ్చు.

• **వారి పేరులు వ్రాయండి.** పది ప్రత్యేకమైన పేర్లు వ్రాయుట ముగించిన తరువాత, మీరు అనుదినము చూసే చోట ఆ కాగితమును అంటించండి.

• **ప్రతి వ్యక్తి యొక్క రక్షణ కొరకు ప్రార్థించుట ఆరంభించండి.** మీరు ప్రార్థించుచుండగా, యేసును గూర్చి మరియు నిత్య జీవమును గూర్చి వినునట్లు వారి మనస్సులనను మరియు హృదయాలను తెరవమని దేవుని అడగండి. గుర్తుంచుకోండి, మనము చెడ్డవారిని మంచివారిగా చేయుటకు ప్రయత్నించుటలేదు, కాని మీరు పొందిన నిత్య జీవ బహుమానమును అనుగ్రహించుట ద్వారా ఆత్మీయముగా మరణించినవారిని తిరిగి లేపుటకు ప్రయత్నించుచున్నాము.

• **ప్రతి ఒక్కరి కొరకు ఇరవై ఒక్క రోజుల పాటు ప్రార్థించుట కొనసాగించండి.** ఈ విశేషమైన ఆత్మల కొరకు ప్రార్థించుటకు మీరు కేటాయించు సమయమును దేవుడు లక్ష్యపెట్టడుగాని, ఏదైనా ఒక అలవాటును చేసుకొనుటకు మనము ఇరవై ఒక్క రోజులు పడుతుంది అని మనకు తెలుసు. కాబట్టి, అంత కాలము పాటు ఈ విషయములను గూర్చి ప్రార్థించండి. తద్వారా నశించినవారి కొరకు ప్రార్థించు అద్భుతమైన అలవాటును మీరు చేసుకోగలుగుతారు.



• **ఒక్కొక్కరితో సంప్రదించుట ఆరంభించండి.** ఇరవై ఒక్క దినముల తరువాత, మీరు ఎన్నుకొనిన ప్రజల కొరకు ప్రార్థించుట పూర్తి చేసియుంటారు కాబట్టి, ఇప్పుడు కార్యరూపం దాల్చవలసిన సమయం వచ్చింది. మొదటి వ్యక్తిని పిలచి మీరు అతనికి ఒకటి చూపించాలని అనుకుంటున్నారని, అతనికి నచ్చితే చూపుతానని కోరండి. మీ స్నేహితుని కాఫీ త్రాగడానికి లేక భోజనము చేయుట కొరకు పిలవండి. తరచుగా కాల్ చేస్తూ ఉండండి లేక అతడు 'సరే' అని చెప్పు వరకు సంప్రదిస్తూ ఉండండి.

• ***దేవుని బిడ్డగా ఉండుట ఎలా* అను పుస్తకమును చూపండి.** మీరు ఈ పుస్తకమును చూశారని మరియు మీ మీద అది ప్రభావమును చూపింది అని, అది అతనికి ఉపయోగకరముగా ఉంటుందేమో చూడమని మీ స్నేహితుని కోరండి. మీ దగ్గర కంప్యూటర్ లేక ఐపాడ్ లేక ఇతర మొబైల్ డివైస్ ఉంటే మీరు ఈ విధంగా చేయవచ్చు: www.howtobeachildofgod.com సందర్శించి, ఇబుక్ చదవండి లేక మీ యొద్ద పుస్తకము లేకపోతే వీడియోను చూడండి.

• **ఒకొక్క పేజీగా పుస్తకమంతా చూడండి.** 14వ పేజీలోని ప్రార్థనను చదవండి, కాని తరువాత మొత్తం పుస్తకాన్ని పూర్తి చెయ్యండి. పుస్తకము చివరిలో ఉన్న లేఖన భాగములను మీ స్నేహితునికి చూపండి, మరియు బైబిలు లేని పక్షమున సులువుగా చదువుట కొరకు అవి ఇవ్వబడినవని తెలియజేయండి. ఒక ఉదాహరణను లేక వాక్య భాగమును వచనములు ఎలా వివరిస్తాయో తెలియపరచండి.




• **మీ కథను చెప్పండి.** ఈ సమయములో, మీ యేసు క్రీస్తును తెలుసుకున్న వృత్తాంతమును లేక సాక్ష్యమును చెప్పండి. ఒక సాక్ష్యము ఈ క్రింది విషయములను వివరిస్తుంది: పరిస్థితి ఎలా ఉండేది, ఏమి జరిగింది, ఇప్పుడు ఎలా ఉంది. ఇతరులకు చెప్పుటకు మీ యొద్ద సాక్ష్యము లేనియెడల, మీరు వ్యక్తిగతముగా ఈ పుస్తకమును చదవండి, 14వ పేజీలో ఉన్న ప్రార్థనను బిగ్గరగా ప్రార్థించండి మరియు మీ హృదయములో ఉన్న మాటను నమ్మండి. *మీ కథను చెప్పుట ఎలా: ఈ పేజీల బయట వ్యక్తిగత జీవిత సాక్ష్యము ద్వారా క్రైస్తవ సాక్ష్యము* అను వ్యాసమును చూడండి.

• **ముందుకు నడిపించు ఒక ప్రశ్నను అడగండి.** మీరు చెప్పిన విషయములు అర్థమయ్యాయో లేదో మీ స్నేహితుని అడగండి. అతడు మరణించిన తరువాత పరలోకము వెళ్తాడను నిశ్చయత అతనికి ఉన్నదో లేదో అడగండి. నిత్య జీవము అను మాట యొక్క అర్థమును గూర్చి అతని ఆలోచనను అడగండి. అతనిని ఆత్మీయ మరియు క్రీస్తు కేంద్రిత మారుమనస్సులోనికి నడిపించండి. మీరు ఏమి మాట్లాడాలో దేవుడు మీకు తెలియజేస్తాడు, మీరు కేవలం ఆయన మాట వినుటకు సముఖత చూపాలి అంతే.

• **మీ స్నేహితుడు యేసు క్రీస్తును తెలుసుకొనునట్లు అతనిని నడిపించండి.** ఆ వ్యక్తి అనుకూలంగా స్పందించినట్లయితే ("నీ దగ్గర ఉన్నది నాకు కావాలి. మీరు క్రైస్తవునిగా ఎలా అయ్యారు? నేను ఇంకా తెలుసుకోవాలనుకుంటున్నాను."), *దేవుని బిడ్డగా ఉండుట ఎలా* అను పుస్తకములోని 14వ పేజీలో ఉన్న ప్రార్థనను చేయుచు అతనిని క్రీస్తులోనికి నడిపించండి మరియు మీ స్నేహితుడు స్వయంగా ప్రార్థించుటకు లేక మీ వెనుక ప్రార్థన చేయుటకు అవకాశం ఇవ్వండి. అతనితో కలసి ప్రార్థించిన తరువాత, 15-20 పేజీలలో ఉన్న మాటలను మరియు చిత్రములను చూడండి మరియు సిలువ సందేశము సరిగా అర్థము చేసుకోబడిందో లేదో చూడండి. మీరు దానిని పూర్తి చేసినట్లయితే, మహిమలో మరొక క్రొత్త పేరు వ్రాయబడుతుంది మరియు మీ స్నేహితుడు దేవుని బిడ్డ అవుతాడు!

**కోతను కోయుట**

ఈ సులువైన సూచనలను మీరు అనుసరించినట్లయితే, మీరు ఆత్మలను రక్షించువారవుతారు. ఎలాంటి ప్రశ్న లేక షరతు లేదు. మీకు పరిచితులైన వారి మీద ప్రభావము చూపు విధముగా ఒక విశేషమైన వ్యక్తిత్వముతోను, ప్రభావముతోను దేవుడు మిమ్ము̄ను చేశాడు. మీరు చెయ్యవలసినదల్లా ప్రార్థన చేసి, వారిని సంప్రదించటమే. **మిగిలిన దంతా ఆయన చేస్తాడు!** చాలాసార్లు, మీరు మీ జాబితాలో వ్రాసుకున్నవారే ఆయన ఏర్పరచుకున్నవారు అవుతారు. వారికి కేవలం ప్రకటించువారు ఒకరు కావాలి మరియు మీరు ఆ వ్యక్తి అవుతారు! **మీరు మీ స్నేహితునితో కలసి ప్రార్థించుచుండగా దేవుడు మీ ద్వారా మాట్లాడతాడు.** ఇదంతా చాలా కాలం క్రితం నిర్ణయించబడింది మరియు దేవుడు మీ రాక కొరకు ఎదురుచూచుచున్నాడు అని నమ్మండి. మీరు అందుబాటులో ఉండండి, దేవుడు కోరుచున్నది ఇదే. ఆ వ్యక్తి క్రీస్తును స్వీకరించుటకు అది సమయము కాదు అనునది మాత్రమే ఒక షరతైయున్నది.



అలాంటప్పుడు, ఆ రోజు మీరు ఆత్మను రక్షించువారు కాలేరు, కాని మీరు విత్తనమును నాటతారు. ఏది ఏమైనా, మీరు మీ పరలోక తండ్రికి విధేయులైయుంటారు, మరియు వాస్తవానికి ఆయన కోరుకునేది ఇది. మీరు దేవుని బిడ్డ అయితే, మీరు కాదు, స్వయంగా మీయందున్న క్రీస్తు ఈ కార్యమును చేయుచున్నాడు.

మత్తయి 4:19-20, మత్తయి 10:32, లూకా 9:60, లూకా 10:2, లూకా 19:10, యోహాను. 15:16, అపో. 1:8, అపో. 9:28, 1 తిమోతి 2:3-4

## అక్షర క్రమములో పూర్తి బైబిలు వచనములు

అపొస్తలుల కార్యములు 1:8 అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశములయందంతటను భూదిగంతముల వరకును, నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను. పేజీ 40

అపొస్తలుల కార్యములు 4:12 మరి ఎవనివలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను. పేజీ 8

అపొస్తలుల కార్యములు 9:28 అతడు యెరూషలేములో వారితోకూడ వచ్చుచు పోవుచు, ప్రభువు నామమునుబట్టి బోధించుచుండెను. పేజీ 40

ఆదికాండము 2:16-17 మరియు దేవుడైన యెహోవా–ఈ తోటలోనున్న ప్రతి వృక్ష ఫలములను నీవు నిరభ్యంతరముగా తినవచ్చును; పేజీ 6

ఆదికాండము 2:7 దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికా రంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను. పేజీ 24

ఆదికాండము 2:8-9 దేవుడైన యెహోవా తూర్పున ఏదెనులో ఒక తోటవేసి తాను నిర్మించిన నరుని దానిలో ఉంచెను. మరియు దేవుడైన యెహోవా చూపునకు రమ్యమైనదియు ఆహారమునకు మంచిదియునైన ప్రతి వృక్షమును, ఆ తోటమధ్యను జీవవృక్షమును, మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షమును నేలనుండి మొలిపించెను. పేజీ 6

ఆదికాండము 3:2-6 అందుకు స్త్రీ–ఈ తోట చెట్ల ఫలములను మేము తినవచ్చును; అయితే తోట మధ్యనున్న చెట్టు ఫలములనుగూర్చి దేవుడు–మీరు చావకుండునట్లు వాటిని తిన కూడదనియు, వాటిని ముట్టకూడదనియు చెప్పెనని సర్పముతో అనెను. అందుకు సర్పము–మీరు చావనే చావరు; ఏలయనగా మీరు వాటిని తిను దినమున మీ కన్నులు తెరవబడుననియు, మీరు మంచి చెడ్డలను ఎరిగిన వారై దేవతలవలె ఉందురనియు దేవునికి తెలియునని స్త్రీతో చెప్పగా స్త్రీ ఆ వృక్షము ఆహారమునకు మంచిదియు, కన్నులకు అందమైనదియు, వివేకమిచ్చు రమ్యమై నదియునై యుండుట చూచినప్పుడు ఆమె దాని ఫలములలో కొన్ని తీసికొనితిని తనతోపాటు తన భర్తకును ఇచ్చెను, అతడు కూడ తినెను; పేజీ 6

ఆదికాండము 3:23 దేవుడైన యెహోవా అతడు ఏ నేలనుండి తీయబడెనో దాని సేద్యపరచుటకు ఏదెను తోటలోనుండి అతని పంపివేసెను.। పేజీ 6

ఎఫెసీయులకు 1:11-12 మరియు క్రీస్తునందు ముందుగా నిరీక్షించిన మనము తన మహిమకు కీర్తికలుగజేయవలెనని, దేవుడు తన చిత్తప్రకారమైన సంకల్పమునుబట్టి మనలను ముందుగా నిర్ణయించి, ఆయనయందు స్వాస్థ్యముగా ఏర్పరచెను. ఆయన తన చిత్తానుసారముగా చేసిన నిర్ణయముచొప్పున సమస్తకార్యములను జరిగించుచున్నాడు. పేజీ 18

ఎఫెసీయులకు 1:13-14 మీరును సత్యవాక్యమును, అనగా మీ రక్షణ సువార్తను విని, క్రీస్తునందు విశ్వాసముంచి, వాగ్దానము చేయబడిన ఆత్మచేత ముద్రింపబడితిరి. దేవుని మహిమకు కీర్తి కలుగుటకై ఆయన సంపాదించుకొనిన ప్రజలకు విమోచనము కలుగు నిమిత్తము ఈ ఆత్మ మన స్వాస్థ్యమునకు సంచకరువుగా ఉన్నాడు. పేజీలు 17 & 19

ఎఫెసీయులకు 1:5-8 ఎట్లనగా తన ప్రియునియందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపామహిమకు కీర్తి కలుగునట్లు, తన చిత్తప్రకారమైన దయాసంకల్పముచొప్పున, యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై, మనలను ముందుగా తన కోసము నిర్ణయించుకొని, మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడకమునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను. దేవుని కృపామహద్దైశ్వర్యమునుబట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తమువలన మనకు విమో చనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది. కాలము సంపూర్ణమైనప్పుడు జరుగవలసిన యేర్పాటునుబట్టి, ఆయన తన దయాసంకల్పముచొప్పున తన చిత్తమునుగూర్చిన మర్మమును మనకు తెలియజేసి, మనకు సంపూర్ణమైన జ్ఞానవివేచన కలుగుటకు, ఆ కృపను మనయెడల విస్తరింపజేసెను. పేజీలు 15 & 16

ఎఫెసీయులకు 1:7 దేవుని కృపామహద్దైశ్వర్యమునుబట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తమువలన మనకు విమో చనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది. పేజీ 4

ఎఫెసీయులకు 2:13 అయినను మునుపు దూరస్థులైన మీరు ఇప్పుడు క్రీస్తుయేసునందు క్రీస్తు రక్తమువలన సమీపస్థులై యున్నారు. పేజీ 13

ఎఫెసీయులకు 2:14 ఆయన మన సమాధానమైయుండి మీకును మాకును ఉండిన ద్వేషమును, అనగా విధిరూపకమైన ఆజ్ఞలుగల ధర్మశాస్త్రమును తన శరీరమందు కొట్టివేయుటచేత మధ్యగోడను పడగొట్టి, మన ఉభయులను ఏకముచేసెను. పేజీ 9

ఎఫెసీయులకు 2:6 క్రీస్తుయేసునందు ఆయన మనకు చేసిన ఉపకారముద్వారా అత్యధికమైన తన కృపామహద్దైశ్వర్యమును రాబోవు యుగములలో కనుపరచునిమిత్తము, క్రీస్తుయేసునందు మనలను ఆయనతోకూడ లేపి, పరలోకమందు ఆయనతోకూడ కూర్చుండబెట్టెను. పేజీ 19

ఎఫెసీయులకు 2:8-9 మీరు విశ్వాసముద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియలవలన కలిగినదికాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు. పేజీలు 8 & 15 & 16

ఎఫెసీయులకు 3:14-15 ఈ హేతువుచేత పరలోకమునందును, భూమిమీదను ఉన్న ప్రతి కుటుంబము ఏ తండ్రినిబట్టి కుటుంబమని పిలువబడుచున్నదో ఆ తండ్రియెదుట నేను మోకాళ్లూని మీరు అంతరంగ పురుషునియందు శక్తికలిగి ఆయన ఆత్మ వలన బలపరచబడునట్లుగాను, పేజీ 17

ఎఫెసీయులకు 4:20-22 అయితే మీరు యేసునుగూర్చి విని, ఆయనయందలి సత్యము ఉన్నది ఉన్నట్టుగానే ఆయనయందు ఉపదేశింపబడినవారైనయెడల, మీరాలాగు క్రీస్తును నేర్చుకొన్నవారుకారు. కావున మునుపటి ప్రవర్తన విషయములోనైతే, మోసకరమైన దురాశవలన చెడిపోవు మీ ప్రాచీనస్వభావమును వదలుకొని... పేజీ 25

కీర్తనలు 16:11 జీవమార్గమును నీవు నాకు తెలియజేసెదవు నీ సన్నిధిని సంపూర్ణ సంతోషము కలదు నీ కుడిచేతిలో నిత్యము సుఖములుకలవు. పేజీ 20

కీర్తనలు 40:3 తనకు స్తోత్రరూపమగు క్రొత్తగీతమును మన దేవుడునా నోట నుంచెను. పేజీ 36

1 కొరింథీయులకు 15:22 ఆదామునందు అందరు ఏలాగు మృతిపొందుచున్నారో, ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రదికింపబడుదురు. పేజీలు 17 & 23

1 కొరింథీయులకు 15:45-46 ఇందు విషయమై—ఆదాము మొదటి మనుష్యుడు జీవించు ప్రాణి ఆయెనని వ్రాయబడియున్నది. కడపటి ఆదాము జీవింపచేయు ఆత్మ ఆయెను.। ఆత్మసంబంధమైనది మొదట కలిగినది కాదు, ప్రకృతిసంబంధమైనదే మొదట కలిగినది; తరువాత ఆత్మసంబంధమైనది. పేజీ 6

1 కొరింథీయులకు 15:57 అయినను మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక. పేజీ 8

1 కొరింథీయులకు 2:16 ప్రభువు మనస్సును ఎరిగి ఆయనకు బోధింప గలవాడెవడు? మనమైతే క్రీస్తు మనస్సు కలిగినవారము. పేజీ 22

1 కొరింథీయులకు 3:16-18 మీరు దేవుని ఆలయమై యున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివసించుచున్నాడనియు మీరెరుగరా? ఎవడైనను దేవుని ఆలయమును పాడుచేసినయెడల దేవుడు వానిని పాడుచేయును. దేవుని ఆలయము పరిశుద్ధమై యున్నది; మీరు ఆ ఆలయమై యున్నారు. ఎవడును తన్నుతాను మోసపరచుకొనకూడదు. మీలో ఎవడైనను ఈ లోకమందు తాను జ్ఞానినని అనుకొనినయెడల, జ్ఞాని అగునట్లు వెఱ్ఱివాడు కావలెను. ఈ లోక జ్ఞానము దేవునిదృష్టికి వెఱ్ఱితనమే. పేజీలు 24 & 25:

1 కొరింథీయులకు 6:17అటువలె ప్రభువుతో కలిసికొనువాడు ఆయనతో ఏకాత్మయై యున్నాడు. పేజీలు 15 & 16 & 24

1 కొరింథీయులకు 6:19-20 మీ దేహము దేవునివలన మీకు అనుగ్రహింపబడి, మీలో నున్న పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నదని మీరెరుగరా? మీరు మీ సొత్తు కారు, విలువపెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి. పేజీ 25

2 కొరింథీయులకు 5:16-21 కావున ఇకమీదట మేము శరీర రీతిగా ఎవనినైనను ఎరుగము; మేము క్రీస్తును శరీర రీతిగా ఎరిగియుండినను ఇకమీదట ఆయనను ఆలాగు ఎరుగము. కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను; సమస్తమును దేవుని వలననైనవి; ఆయన మనలను క్రీస్తుద్వారా తనతో సమాధానపరచుకొని, ఆ సమాధాన పరచు పరిచర్యను మాకు అనుగ్రహించెను. అదేమనగా, దేవుడు వారి అపరాధములను వారిమీద మోపక, క్రీస్తునందు లోకమును తనతో సమాధానపరచుకొనుచు, ఆ సమాధానవాక్యమును మాకు అప్పగించెను. కావున దేవుడు మా ద్వారా వేడుకొనినట్టు మేము క్రీస్తుకు రాయబారులమై—దేవునితో సమాధానపడుడని క్రీస్తు పక్షముగా మిమ్మును బతిమాలుకొనుచున్నాము. ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను. పేజీ 25

2 కొరింథీయులకు 5:17 కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను; పేజీ 20

2 కొరింథీయులకు 5:18 సమస్తమును దేవుని వలననైనవి; ఆయన మనలను క్రీస్తుద్వారా తనతో సమాధానపరచుకొని, ఆ సమాధాన పరచు పరిచర్యను మాకు అనుగ్రహించెను. పేజీ 8

కొలొస్సయులకు 1:15 ఆయన అదృశ్యదేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆదిసంభూతుడై యున్నాడు. పేజీలు 1 & 2

కొలొస్సయులకు 1:27b ...అనగా మీయందున్న క్రీస్తు, మహిమ నిరీక్షణయై యున్నాడను సంగతిని దేవుడు తన పరిశుద్ధులకు తెలియపరచగోరి యిప్పుడు ఆ మర్మమును వారికి బయలుపరచెను. పేజీ 25

కొలొస్సయులకు 2:10 మరియు ఆయనయందు మీరును సంపూర్ణులై యున్నారు; ఆయన సమస్త ప్రధానులకును అధికారులకును శిరస్సై యున్నాడు; పేజీ 18

కొలొస్సయులకు 2:12-14 మీరు బాప్తిస్మమందు ఆయనతోకూడ పాతిపెట్టబడినవారై ఆయనను మృతులలోనుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా ఆయనతోకూడ లేచితిరి. మరియు అపరాధముల వలనను, శరీరమందు సున్నతిపొందక యుండుటవలనను, మీరు మృతులై యుండగా, దేవుడు వ్రాతరూపకమైన ఆజ్ఞలవలన మనమీద ఋణముగాను మనకు విరోధముగాను నుండిన పత్రమును మేకులతో సిలువకు కొట్టి, దానిమీది చేవ్రాతను తుడిచివేసి, మనకు అడ్డములేకుండ దానిని ఎత్తి వేసి మన అపరాధములన్నిటిని క్షమించి, ఆయనతోకూడ మిమ్మును జీవింపచేసెను; ఆయన ప్రధానులను అధికారులను నిరాయుధులనుగాచేసి, సిలువచేత జయోత్సవముతో వారిని పెట్టి తెచ్చి బాహాటముగా వేడుకకు కనుపరచెను. పేజీ 19

కొలొస్సయులకు 2:6-7 కావున మీరు ప్రభువైన క్రీస్తుయేసును అంగీకరించిన విధముగా ఆయనయందు వేరుపారినవారై, యింటివలె కట్టబడుచు, మీరు నేర్చుకొనిన ప్రకారముగా విశ్వాసమందు స్థిరపరచబడుచు, కృతజ్ఞతాస్తుతులు చెల్లించుటయందు విస్తరించుచు, ఆయనయందుండి నడుచుకొనుడి. పేజీలు 15 & 16

కొలొస్సయులకు 2:9 ఏలయనగా దేవత్వముయొక్క సర్వపరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది; పేజీలు 1 & 2

కొలొస్సయులకు 3:1-3 మీరు క్రీస్తుతోకూడ లేపబడినవారైతే పైనున్న వాటినే వెదకుడి, అక్కడ క్రీస్తు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండియున్నాడు. పైనున్న వాటిమీదనేగాని, భూసంబంధమైనవాటిమీద మనస్సు పెట్టుకొనకుడి; ఏలయనగా మీరు మృతిపొందితిరి, మీ జీవము క్రీస్తుతోకూడ దేవునియందు దాచబడియున్నది. పేజీ 19

కొలొస్సయులకు 4:5-6 సమయము పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు, సంఘమునకు వెలుపటి వారియెడల జ్ఞానము కలిగి నడుచు కొనుడి. ప్రతిమనుష్యునికి ఏలాగు ప్రత్యుత్తరమియ్య వలెనో అది మీరు తెలిసికొనుటకై మీ సంభాషణ ఉప్పు వేసినట్టు ఎల్లప్పుడు రుచిగలదిగాను కృపాసహితముగాను ఉండనియ్యుడి. పేజీ 36

గలతీయులకు 1:15-16 అయినను తల్లిగర్భమునందు పడినది మొదలుకొని నన్ను ప్రత్యేకపరచి, తన కృపచేత నన్ను పిలిచిన దేవుడు నేను అన్యజనులలో తన కుమారుని ప్రకటింపవలెనని ఆయనను నాయందు బయలుపరప నను గ్రహించినప్పుడు మనుష్యమాత్రులతో నేను సంప్రతింపలేదు. పేజీ 8

గలతీయులకు 2:20 నేను క్రీస్తుతోకూడ సిలువ వేయబడియున్నాను; ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, నా కొరకు తన్నుతాను అప్పగించుకొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసమువలన జీవించుచున్నాను. పేజీ 18

గలతీయులకు 4:4-7 అయితే కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను; ఆయన స్త్రీయందు పుట్టి, మనము దత్తపుత్రులము కావలెనని ధర్మశాస్త్రమునకు లోబడియున్నవారిని విమోచించుటకై ధర్మశాస్త్రమునకు లోబడినవాడాయెను. మరియు మీరు కుమారులై యున్నందున–నాయనా తండ్రీ, అని మొఱ్ఱపెట్టు తన కుమారుని ఆత్మను దేవుడు మన హృదయములలోనికి పంపెను. కాబట్టి నీవిక దాసుడవు కావు కుమారుడవే. కుమారుడవైతే దేవునిద్వారా వారసుడవు. పేజీ 18

గలతీయులకు 5:16 నేను చెప్పునదేమనగా ఆత్మానుసారముగా నడుచు కొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు.l పేజీ 23

గలతీయులకు 5:23-24 ఇట్టివాటికి విరోధమైన నియమమేదియు లేదు. క్రీస్తుయేసు సంబంధులు శరీరమును దాని యిచ్ఛలతోను దురాశలతోను సిలువవేసి యున్నారు. పేజీలు 17 & 18

1 తిమోతికి 2:3-4 ఇది మంచిదియు మన రక్షకుడగు దేవునిదృష్టికి అనుకూలమైనదియునై యున్నది. ఆయన, మనుష్యులందరు రక్షణపొంది సత్యమునుగూర్చిన అనుభవజ్ఞానముగలవారై యుండవలెనని యిచ్ఛయించుచున్నాడు. పేజీ 40

1 తిమోతికి 2:5-6 దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్య వర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తుయేసను నరుడు. ఈయన అందరికొరకు విమోచన క్రయధనముగా తన్నుతానే సమర్పించుకొనెను. దీనినిగూర్చిన సాక్ష్యము యుక్త కాలములయందు ఇయ్యబడును. పేజీలు 8 & 12

2 తిమోతికి 1:7 దేవుడు మనకు శక్తియు ప్రేమయు, ఇంద్రియ నిగ్రహమునుగల ఆత్మనే యిచ్చెను గాని పిరికితనముగల ఆత్మ నియ్యలేదు. పేజీ 21

1 థెస్సలొనీకయులకు 1:6-8 పరిశుద్ధాత్మవలన కలుగు ఆనందముతో గొప్ప ఉపద్రవమందు మీరు వాక్యము నంగీకరించి, మమ్మును ప్రభువును పోలి నడుచుకొనినవారైతిరి. కాబట్టి మాసిదోనియలోను అకయలోను విశ్వాసులందరికిని మాదిరియైతిరి; ఎందుకనగా మీయొద్దనుండి ప్రభువు వాక్యము మాసిదోనియలోను అకయలోను మ్రోగెను; అక్కడమాత్రమే గాక ప్రతి స్థలమందును దేవునియెడల ఉన్న మీ విశ్వాసము వెల్లడాయెను గనుక, మేమేమియు చెప్పవలసిన అవశ్యములేదు. పేజీ 36

1 థెస్సలొనీకయులకు 5:23-24 సమాధానకర్తయగు దేవుడే మిమ్మును సంపూర్ణముగా పరిశుద్ధపరచును గాక. మీ ఆత్మయు, జీవమును శరీరమును మన ప్రభువైన యేసుక్రీస్తు రాకడయందు నిందా రహితముగాను, సంపూర్ణముగాను ఉండునట్లు కాపాడబడును గాక. మిమ్మును పిలుచువాడు నమ్మకమైనవాడు గనుక ఆలాగు చేయును. పేజీ 24 & 25

1 పేతురు 1:18-19 పిత్రుపారంపర్యమైన మీ వ్యర్థప్రవర్తనను విడిచిపెట్టు నట్లుగా వెండి బంగారములవంటి క్షయ వస్తువులచేత మీరు విమోచింపబడలేదుగాని! అమూల్యమైన రక్తముచేత, అనగా నిర్దోషమును నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్లవంటి క్రీస్తు రక్తముచేత, విమోచింపబడితిరని మీరెరుగుదురుగదా. పేజీ 25

1 పేతురు 2:24 మనము పాపముల విషయమై చనిపోయి, నీతివిషయమై జీవించునట్లు, ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసి కొనెను. ఆయన పొందిన గాయములచేత మీరు స్వస్థత నొందితిరి. పేజీ 4

1 పేతురు 3:15 మీలో ఉన్న నిరీక్షణనుగూర్చి మిమ్మును హేతువు అడుగు ప్రతివానికిని సాత్వికముతోను భయముతోను సమాధానము చెప్పుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండి, మీ హృదయములయందు క్రీస్తును ప్రభువుగా ప్రతిష్ఠించుడి; పేజీ 36

1 పేతురు 3:18 ఏలయనగా మనలను దేవునియొద్దకు తెచ్చుటకు, అనీతిమంతులకొరకు నీతిమంతు డైన క్రీస్తు శరీరవిషయములో చంపబడియు, ఆత్మవిషయములో బ్రదికింపబడి, పాపముల విషయములో ఒక్క సారే శ్రమపడెను. పేజీ 12

ప్రకటన 12:11 వారు గొఱ్ఱెపిల్ల రక్తమునుబట్టియు, తామిచ్చిన సాక్ష్యమునుబట్టియు వానిని జయించియున్నారు గాని, మరణమువరకు తమ ప్రాణములను ప్రేమించినవారు కారు. పేజీ 36

ప్రకటన 19:10 అందుకు నేను అతనికి నమస్కారము చేయుటకై అతని పాదముల యెదుట సాగిలపడగా అతడు–వద్దు సుమీ. నేను నీతోను, యేసునుగూర్చిన సాక్ష్యము చెప్పు నీ సహోదరులతోను సహదాసుడను; దేవునికే నమస్కారము చేయుము. యేసునుగూర్చిన సాక్ష్యము ప్రవచనసారమని నాతో చెప్పెను. పేజీ 36

ప్రకటన 21:2 మరియు నేను నూతనమైన యెరూషలేము అను ఆ పరిశుద్ధపట్టణము తన భర్తకొరకు అలంకరింపబడిన పెండ్లికుమార్తెవలె సిద్ధపడి పరలోకమందున్న దేవుని యొద్దనుండి దిగి వచ్చుట చూచితిని. పేజీ 20

ప్రకటన 3:20 ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండితట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపుతీసినయెడల, నేను అతనియొద్దకు వచ్చి అతనితో నేనును, నాతోకూడ అతడును భోజనము చేయుదుము. పేజీ 9

ప్రసంగి 3:11 దేనికాలమునందు అది చక్కగా నుండునట్లు సమస్తమును ఆయన నియమించియున్నాడు; ఆయన శాశ్వతకాల జ్ఞానమును నరుల హృదయమందుంచియున్నాడుగాని దేవుడు చేయుక్రియలను పరిశీలనగా తెలిసికొనుటకు అది చాలదు. పేజీ 10

ఫిలిప్పీయులకు 2:5-8 క్రీస్తుయేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి. ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు, ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువమరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్ను తాను తగ్గించు కొనెను. పేజీలు 1 & 2 & 22 & 25

ఫిలిప్పీయులకు 3:20 మన పౌరస్థితి పర లోకమునందున్నది; అక్కడనుండి ప్రభువైన యేసుక్రీస్తు అను రక్షకుని నిమిత్తము కనిపెట్టుకొనియున్నాము. పేజీలు 20 & 22 & 23

ఫిలిప్పీయులకు 4:6-7 దేనినిగూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయములకును మీ తలంపులకును కావలియుండును. పేజీ 26

మత్తయి 10:32 మనుష్యులయెదుట నన్ను ఒప్పుకొనువాడెవడో పరలోకమందున్న నా తండ్రి యెదుట నేనును వానిని ఒప్పుకొందును. పేజీ 40

మత్తయి 1:20b-23 దావీదు కుమారుడవైన యోసేపూ, నీ భార్యయైన మరియను చేర్చు కొనుటకు భయపడకుము, ఆమె గర్భము ధరించినది పరిశుద్ధాత్మవలన కలిగినది; ఆమె యొక కుమారుని కనును; తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను. ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును. ఆయనకు ఇమ్మానుయేలను పేరు పెట్టుదురు అని ప్రభువు తన ప్రవక్తద్వారా పలికిన మాట నెరవేరునట్లు ఇదంతయు జరిగెను. ఇమ్మానుయేలను పేరునకు భాషాంతరమున దేవుడు మనకు తోడని అర్థము. పేజీ 1

మత్తయి 26:28-29 ఇది నా రక్తము, అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తము. నా తండ్రి రాజ్యములో మీతోకూడ నేను ఈ ద్రాక్షారసము క్రొత్త దిగా త్రాగు దినమువరకు, ఇకను దాని త్రాగనని మీతో చెప్పుచున్నాననెను. పేజీ 4

మత్తయి 27:57-61యేసు శిష్యుడుగానున్న అరిమతయియ యోసేపు అను ఒక ధనవంతుడు సాయంకాలమైనప్పుడు వచ్చి పిలాతు నొద్దకు వెళ్లి, యేసు దేహమును తనకిమ్మని అడుగగా, పిలాతు దానిని అతని కప్పగింప నాజ్ఞాపించెను. యోసేపు ఆ దేహమును తీసికొని శుభ్రమైన నారబట్టతో చుట్టి తాను రాతిలో తొలిపించుకొనిన క్రొత్త సమాధిలో దానిని ఉంచి, సమాధి ద్వారమునకు పెద్దరాయి పొర్లించి వెళ్లిపోయెను. మగ్దలేనే మరియయు, వేరొక మరియయు, అక్కడనే సమాధికి ఎదురుగాకూర్చుండియుండిరి. పేజీ 4

మత్తయి 3:13-17 ఆ సమయమున యోహానుచేత బాప్తిస్మము పొందుటకు యేసు గలిలయనుండి యొర్దాను దగ్గర నున్న అతనియొద్దకు వచ్చెను. అందుకు యోహాను –నేను నీచేత బాప్తిస్మము పొందవలసినవాడనై యుండగా నీవు నాయొద్దకు వచ్చుచున్నావా? అని ఆయనను నివారింపజూచెను గాని యేసు–ఇప్పటికి కానిమ్ము; నీతి యావత్తు ఈలాగు నెరవేర్చుట మనకు తగియున్నదని అతనికి ఉత్తరమిచ్చెను గనుక అతడాలాగు కానిచ్చెను. యేసు బాప్తిస్మము పొందిన వెంటనే నీళ్లలోనుండి ఒడ్డునకు వచ్చెను; ఇదిగో ఆకాశము తెరవబడెను, దేవుని ఆత్మ పావురమువలె దిగి తనమీదికి వచ్చుట చూచెను. మరియు–ఇదిగో ఈయనే నా ప్రియ కుమారుడు, ఈయనయందు నేనానందించుచున్నానని యొక శబ్దము ఆకాశమునుండి వచ్చెను. పేజీలు 3 & 26

మత్తయి 4:19-20 ఆయన నా వెంటబడి రండి, నేను మిమ్మును మనుష్యులను పట్టుజాలరులనుగా చేతునని వారితో చెప్పెను; వెంటనే వారు తమ వలలు విడిచిపెట్టి ఆయనను వెంబడించిరి. పేజీ 40

మత్తయి 7:13-14 ఇరుకు ద్వారమున ప్రవేశించుడి; నాశనమునకు పోవు ద్వారము వెడల్పును, ఆ దారి విశాలమునైయున్నది, దాని ద్వారా ప్రవేశించువారు అనేకులు. జీవమునకు పోవు ద్వారము ఇరుకును ఆ దారి సంకుచితమునై యున్నది, దాని కనుగొనువారు కొందరే. పేజీ 23

మత్తయి 7:28-29 యేసు ఈ మాటలు చెప్పి ముగించినప్పుడు జనసమూహములు ఆయన బోధకు ఆశ్చర్యపడుచుండిరి. ఏలయనగా ఆయన వారి శాస్త్రులవలె కాక అధికారముగలవానివలె వారికి బోధించెను. పేజీ 3

మత్తయి 7:7-8 అడుగుడి మీకియ్యబడును, వెదకుడి మీకు దొరకును, తట్టుడి మీకు తీయబడును. అడుగు ప్రతివాడును పొందును, వెదకువానికి దొరకును, తట్టువానికి తీయబడును. పేజీ 26

మార్కు 6:2-3 విశ్రాంతిదినము వచ్చినప్పుడు ఆయన సమాజమందిరములో బోధింపనారంభించెను. అనేకులు ఆయన బోధ విని ఆశ్చర్యపడి—ఈ సంగతులు ఇతనికి ఎక్కడనుండి వచ్చెను? ఇతనికియ్యబడిన ఈ జ్ఞానమెట్టిది? ఇతని చేతుల వలన ఇట్టి అద్భుతములు చేయబడుచున్నవి? ఇదేమి? పేజీ 5

యాకోబు 5:16 మీ పాపములను ఒకనితోనొకడు ఒప్పుకొనుడి; మీరు స్వస్థతపొందునట్లు ఒకనికొరకు ఒకడు ప్రార్థనచేయుడి. నీతిమంతుని విజ్ఞాపన మనఃపూర్వకమైనదై బహుబలము గలదై యుండును. పేజీ 26

యెహెజ్కేలు 36:26-27 నూతన హృదయము మీ కిచ్చెదను, నూతన స్వభావము మీకు కలుగజేసెదను, రాతిగుండె మీలోనుండి తీసివేసి మాంసపు గుండెను మీకిచ్చెదను. నా ఆత్మను మీయందుంచి, నా కట్టడల ననుసరించువారినిగాను నా విధులను గైకొను వారినిగాను మిమ్మును చేసెదను. పేజీ 8

యెహోషువ 1:8 ఈ ధర్మశాస్త్రగ్రంథమును నీవు బోధింపక తప్పిపోకూడదు. దానిలో వ్రాయబడిన వాటన్నిటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దాని ధ్యానించినయెడల నీ మార్గమును వర్ధిల్లజేసికొని చక్కగా ప్రవర్తించెదవు. పేజీ 26

1 యోహాను 1:7 అయితే ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడిచినయెడల, మనము అన్యోన్యసహవాసము గలవారమై యుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును. పేజీ 4

యోహాను 10:10 దొంగ దొంగతనమును హత్యను నాశనమును చేయుటకు వచ్చును గాని మరి దేనికిని రాడు; గొఱ్ఱెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. పేజీ 9

యోహాను 10:30 నేనును తండ్రియును ఏకమై యున్నామని వారితో చెప్పెను. పేజీలు 1 & 2

యోహాను 11:25-26 అందుకు యేసు—పునరుత్థానమును జీవమును నేనే; నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రదుకును;। బ్రదికి నాయందు విశ్వాసముంచు ప్రతివాడును ఎన్నటికిని చనిపోడు. ఈ మాట నమ్ముచున్నావా? అని ఆమెను నడిగెను. పేజీలు 15 & 16 & 19

యోహాను 12:17 ఆయన లాజరును సమాధిలోనుండి పిలిచి మృతులలోనుండి అతని లేపినప్పుడు, ఆయనతోకూడ ఉండిన జనులు సాక్ష్యమిచ్చిరి. పేజీ 36

యోహాను 14:13-14 మీరు నా నామమున దేని నడుగుదురో తండ్రి కుమారునియందు మహిమపరచబడుటకై దానిని చేతును. నా నామమున మీరు నన్నేమి అడిగినను నేను చేతును. పేజీ 26

యోహాను 14:20 నేను నా తండ్రియందును, మీరు నాయందును, నేను మీయందును ఉన్నామని ఆ దినమున మీరెరుగుదురు. పేజీలు 18 & 19

యోహాను 14:6-7 యేసు —నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు. మీరు నన్ను ఎరిగియుంటే నా తండ్రిని ఎరిగియుందురు; ఇప్పటినుండి మీరాయనను ఎరుగుదురు, ఆయనను చూచియున్నారని చెప్పెను. పేజీలు 13 & 15 & 16

యోహాను 15:16 మీరు నన్ను ఏర్పరచుకొనలేదు; మీరు నా పేరట తండ్రిని ఏమి అడుగుదురో అది ఆయన మీకనుగ్రహించునట్లు మీరు వెళ్లి ఫలించుటకును, మీ ఫలము నిలిచియుండుటకును నేను మిమ్మును ఏర్పరచుకొని నియమించితిని. పేజీ 40

యోహాను 15:7 నాయందు మీరును మీయందు నా మాటలును నిలిచియుండినయెడల మీకేది యిష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపబడును. పేజీ 26

యోహాను 16:28 నేను తండ్రియొద్దనుండి బయలుదేరి లోకమునకు వచ్చియున్నాను; మరియు లోకమును విడిచి తండ్రియొద్దకు వెళ్లుచున్నానని వారితో చెప్పెను. పేజీ 5

యోహాను 16:33 నాయందు మీకు సమాధానము కలుగునట్లు ఈ మాటలు మీతో చెప్పుచున్నాను. లోకములో మీకు శ్రమ కలుగును; అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించియున్నాననెను. పేజీ 10

యోహాను 1:14 ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్యసంపూర్ణుడుగా మనమధ్య నివసించెను; తండ్రివలన కలిగిన అద్వితీయకుమారుని మహిమవలె మనము ఆయన మహిమను కనుగొంటిమి పేజీలు 1 & 2

యోహాను 1:9 మన పాపములను మనము ఒప్పుకొనినయెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును. పేజీ 26

యోహాను 3:1-3 మనము దేవుని పిల్లలమని పిలువబడునట్లు తండ్రి మన కెట్టి ప్రేమ ననుగ్రహించెనో చూడుడి; మనము దేవుని పిల్లలమే. ఈ హేతువుచేత లోకము మనలను ఎరుగదు, ఏలయనగా అది ఆయనను ఎరుగలేదు.। ప్రియులారా, యిప్పుడు మనము దేవుని పిల్లలమై యున్నాము. మనమిక ఏమవుదుమో అది

ఇంక ప్రత్యక్షపరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్టుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందుమని యెరుగుదుము. ఆయనయందు ఈ నిరీక్షణ పెట్టుకొనిన ప్రతివాడును ఆయన పవిత్రుడై యున్నట్టుగా తన్ను పవి త్రునిగా చేసికొనును. పేజీ 25

యోహాను 3:16 దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. పేజీ 12

యోహాను 3:6 శరీర మూలముగా జన్మించినది శరీరమును ఆత్మమూలముగా జన్మించినది ఆత్మయునై యున్నది. పేజీలు 19 & 24

యోహాను 3:9-10 దేవుని మూలముగా పుట్టిన ప్రతివానిలో ఆయన బీజము నిలుచును గనుక వాడు పాపముచేయడు; వాడు దేవుని మూలముగా పుట్టినవాడు గనుక పాపము చేయజాలడు. దీనినిబట్టి దేవుని పిల్లలెవరో అపవాది పిల్లలెవరో తేట పడును. నీతిని జరిగించని ప్రతివాడును, తన సహోదరుని ప్రేమింపని ప్రతివాడును దేవుని సంబంధులు కారు. పేజీ 25

యోహాను 5:12-13 దేవుని కుమారుని అంగీకరించువాడు జీవముగలవాడు; దేవుని కుమారుని అంగీకరింపని వాడు జీవములేని వాడే. దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవముగలవారని తెలిసికొనునట్లు నేను ఈ సంగతు లను మీకు వ్రాయుచున్నాను. పేజీలు 15 & 16

యోహాను 5:18-19 దేవుని మూలముగా పుట్టియున్నవాడెవడును పాపము చేయడని యెరుగుదుము. దేవునిమూలముగా పుట్టినవాడు తన్ను భద్రముచేసికొనును గనుక దుష్టుడు వాని ముట్టడు. మనము దేవుని సంబంధులమనియు, లోకమంతయు దుష్టుని యందున్నదనియు ఎరుగుదుము. పేజీ 17

యోహాను 9:25 వాడు—ఆయన పాపియో కాడో నేనెరుగను; ఒకటి మాత్రము నేనెరుగుదును; నేను గ్రుడ్డివాడనైయుండి ఇప్పుడు చూచుచున్నాననెను. పేజీ 36

రోమా 10:13 ఎందుకనగా— ప్రభువు నామమునుబట్టి ప్రార్థనచేయు వాడెవడో వాడు రక్షింపబడును. పేజీలు 15 & 16

రోమా 10:9 అదేమనగా—యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు. పేజీలు 15 & 16

రోమా 12:1 కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమునుబట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది. పేజీ 25

రోమా 12:4-5 ఒక్క శరీరములో మనకు అనేక అవయవములుండినను, ఈ అవయవములన్నిటికిని ఒక్కటే పని యేలాగు ఉండదో, ఆలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా ఉండి, ఒకనికొకరము ప్రత్యేకముగా అవయవములమై యున్నాము. పేజీ 25

రోమా 3:23 ఏ భేదమును లేదు; అందరును పాపముచేసి దేవుడు అను గ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు. పేజీలు 7 & 11

రోమా 5:1-2 కాబట్టి విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తుద్వారా దేవునితో సమాధానము కలిగియుందము మరియు ఆయనద్వారా మనము విశ్వాసమువలన ఈ కృపయందు ప్రవేశముగలవారమై, అందులో నిలిచియుండి, దేవుని మహిమనుగూర్చిన నిరీక్షణనుబట్టి అతిశయపడుచున్నాము. పేజీలు 10 & 12

రోమా 5:11 అంతేకాదు; మన ప్రభువైన యేసు క్రీస్తుద్వారా మనము దేవునియందు అతిశయపడుచున్నాము; ఆయన ద్వారానే మనము ఇప్పుడు సమాధానస్థితి పొంది యున్నాము. పేజీ 20

రోమా 5:12 ఇట్లుండగా ఒక మనుష్యునిద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను. పేజీ 7

రోమా 5:18-19 కాబట్టి తీర్పు ఒక్క అపరాధమూలమున వచ్చినదై, మనుష్యులకందరికిని శిక్షావిధి కలుగుటకు ఏలాగు కారణమాయెనో, ఆలాగే ఒక్క పుణ్య కార్యమువలన కృపాదానము మనుష్యులకందరికిని జీవప్రదమైన నీతి విధింపబడుటకు కారణమాయెను. ఏలయనగా ఒక మనుష్యుని అవిధేయతవలన అనేకులు పాపులుగా ఏలాగు చేయబడిరో, ఆలాగే ఒకని విధేయతవలన అనేకులు నీతిమంతులుగా చేయబడుదురు. పేజీలు 7 & 17

రోమా 5:5 ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గుపరచదు. మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడియున్నది. పేజీ 19

రోమా 5:6 ఏలయనగా మనమింక బలహీనులమై యుండగా, క్రీస్తు యుక్తకాలమున భక్తిహీనులకొరకు చనిపోయెను. పేజీ. 4

రోమా 5:9 కాబట్టి ఆయన రక్తమువలన ఇప్పుడు నీతిమంతులముగా తీర్చబడి, మరింత నిశ్చయముగా ఆయన ద్వారా ఉగ్రతనుండి రక్షింపబడుదుము. పేజీ 8

రోమా 6:11-13 అటువలె మీరును పాపము విషయమై మృతులుగాను, దేవుని విషయమై క్రీస్తుయేసునందు సజీవులుగాను మిమ్మును మీరే యెంచుకొనుడి. కాబట్టి శరీర దురాశలకు లోబడునట్లుగా చావునకు లోనైన మీ శరీరమందు పాపమును ఏలనియ్యకుడి. మరియు మీ అవయవములను దుర్నీతి సాధనములుగా

పాపమునకు అప్పగింపకుడి, అయితే మృతులలోనుండి సజీవులమనుకొని, మిమ్మును మీరే దేవునికి అప్పగించుకొనుడి, మీ అవయవములను నీతిసాధనములుగా దేవునికి అప్పగించుడి. పేజీ 25

రోమా 6:16 లోబడుటకు దేనికి మిమ్మును మీరు దాసులుగా అప్పగించుకొందురో, అది చావు నిమిత్తముగా పాపమునకే గాని, నీతి నిమిత్తముగా విధేయతకే గాని దేనికి మీరు లోబడుదురో దానికే దాసులగుదురని మీరెరుగరా? పేజీలు 9 & 23

రోమా 6:21 అప్పటి క్రియలవలన మీకేమి ఫలము కలిగెను? వాటినిగురించి మీరిప్పుడు సిగ్గుపడుచున్నారు కారా? వాటి అంతము మరణమే. పేజీ 9

రోమా 6:23 ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్యజీవము. పేజీ 11

రోమా 6:4-6 కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలోనుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతనజీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మమువలన మరణములో పాలుపొందుటకై ఆయనతోకూడ పాతిపెట్టబడితిమి. మరియు ఆయన మరణముయొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యముగలవారమైనయెడల, ఆయన పునరుత్థానముయొక్క సాదృశ్యమందును ఆయనతో ఐక్యముగలవారమై యుందుము. ఏమనగా మనమికను పాపమునకు దాసులము కాకుండుటకు పాపశరీరము నిరర్థకమగునట్లు, మన ప్రాచీన స్వభావము ఆయనతోకూడ సిలువవేయబడెనని యెరుగుదుము. పేజీలు 18 & 19

రోమా 7:14-25 ధర్మశాస్త్రము ఆత్మ సంబంధమైనదని యెరుగుదుము; అయితే నేను పాపమునకు అమ్మబడి శరీరసంబంధినై యున్నాను. ఏలయనగా నేను చేయునది నేనెరుగను; నేను చేయ నిచ్ఛయించునది చేయక ద్వేషించునదియే చేయుచున్నాను. ఇచ్ఛ యింపనిది నేను చేసినయెడల ధర్మశాస్త్రము శ్రేష్ఠమైనదైనట్టు ఒప్పుకొనుచున్నాను. కావున ఇకను దానిచేయు నది నాయందు నివసించు పాపమే గాని నేను కాదు. నాయందు, అనగా నా శరీరమందు మంచిది ఏదియు నివసింపదని నేనెరుగుదును. మేలైనది చేయవలెనను కోరిక నాకు కలుగుచున్నది గాని, దానిని చేయుట నాకు కలుగుటలేదు. నేను చేయగోరు మేలుచేయక చేయగోరని కీడుచేయుచున్నాను. నేను కోరని దానిని చేసినయెడల, దానిని చేయునది నాయందు నివసించు పాపమే గాని యికను నేను కాదు. కాబట్టి మేలుచేయగోరు నాకు కీడుచేయుట కలుగుచున్నదను ఒక నియమము నాకు కనబడుచున్నది. అంతరంగపురుషుని బట్టి దేవుని ధర్మశాస్త్రమునందు నేను ఆనందించుచున్నాను గాని వేరొక నియమము నా అవయవములలో ఉన్నట్టు నాకు కనబడుచున్నది. అది నా మనస్సు నందున్న ధర్మశాస్త్రముతో పోరాడుచు నా అవయవములలోనున్న పాపనియమమునకు నన్ను చెరపెట్టి లోబరచుకొనుచున్నది. అయ్యో, నేనెంత దౌర్భాగ్యు డను? ఇట్టి మరణమునకు లోనగు శరీరమునుండి నన్నెవడు విడిపించును? మన ప్రభువైన యేసుక్రీస్తుద్వారా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. కాగా మనస్సు విషయములో నేను దైవనియమమునకును, శరీర విషయములో పాపనియమమునకును దాసుడనై యున్నాను. పేజీ 23

రోమా 8:1-2 కాబట్టి యిప్పుడు క్రీస్తుయేసునందున్నవారికి ఏ శిక్షావిధియు లేదు.। క్రీస్తుయేసునందు జీవమునిచ్చు ఆత్మయొక్క నియమము పాపమరణముల నియమమునుండి నన్ను విడిపించెను. ఎట్లనగా ధర్మశాస్త్రము దేనిని చేయజాలక పోయెనో దానిని దేవుడు చేసెను. పేజీలు 17 & 23

రోమా 8:10 క్రీస్తు మీలోనున్నయెడల మీ శరీరము పాపవిషయమై మృతమైనది గాని మీ ఆత్మ నీతివిషయమై జీవము కలిగియున్నది. పేజీలు 19 & 24 & 25

రోమా 8:15-17a ఏలయనగా మరల భయపడుటకు మీరు దాస్యపు ఆత్మను పొందలేదుగాని దత్తపుత్రాత్మను పొంది తిరి. ఆ ఆత్మ కలిగినవారమై మనము—అబ్బా తండ్రీ అని మొఱ్ఱపెట్టుచున్నాము. మనము దేవుని పిల్లలమని ఆత్మ తానే మన ఆత్మతోకూడ సాక్ష్యమిచ్చుచున్నాడు. మనము పిల్లలమైతే వారసులము, అనగా దేవుని వారసు లము; క్రీస్తుతోకూడ మహిమపొందుటకు ఆయనతో శ్రమపడినయెడల, క్రీస్తుతోడి వారసులము. పేజీలు 20 & 21

రోమా 8:3-4 శరీరము ననుసరింపక ఆత్మననుసరించియే నడుచుకొను మనయందు ధర్మశాస్త్రసంబంధమైన నీతివిధి నెరవేర్చబడవలెనని పాపపరిహారము నిమిత్తము దేవుడు తన సొంత కుమారుని పాపశరీరాకారముతో పంపి, ఆయన శరీరమందు పాపమునకు శిక్ష విధించెను. పేజీలు 1 & 2 & 4

రోమా 8:37 అయినను మనలను ప్రేమించినవాని ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయము పొందుచున్నాము. పేజీ 9

రోమా 8:5-6 శరీరానుసారులు శరీరవిషయములమీద మనస్సునుంతురు; ఆత్మానుసారులు ఆత్మవిషయములమీద మనస్సునుంతురు; శరీరానుసారమైన మనస్సు మరణము; ఆత్మానుసారమైన మనస్సు జీవమును సమాధానమునై యున్నది. పేజీలు 17 & 23

లూకా 10:2 పంపినప్పుడాయన వారితో ఇట్లనెను—కోత విస్తారముగా ఉన్నది గాని పనివారు కొద్దిమందియే; కాబట్టి కోత యజమానుని తన కోతకు పనివారిని పంప వేడుకొనుడి. పేజీ 40

లూకా 19:10 నశించినదానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెనని అతనితో చెప్పెను. పేజీ 40

లూకా 1:78-79 మన పాదములను సమాధాన మార్గములోనికి నడిపించునట్లు చీకటిలోను మరణచ్ఛాయలోను కూర్చుండువారికి వెలుగిచ్చుటకై ఆ మహా వాత్సల్యమునుబట్టి పైనుండి ఆయన మనకు అరుణోదయ దర్శనమనుగ్రహించెను. పేజీ 10

లూకా 24:1-7 ఆదివారమున తెల్లవారుచుండగా (ఆ స్త్రీలు) తాము సిద్ధపరచిన సుగంధ ద్రవ్యములను తీసికొని సమాధి యొద్దకు వచ్చి సమాధిముందర ఉండిన రాయి దొరలింప బడియుండుట చూచి లోపలికి వెళ్లిరి గాని ప్రభువైన యేసు దేహము వారికి కనబడలేదు. ఇందునుగూర్చి వారికేమియు తోచకయుండగా, ప్రకాశమానమైన వస్త్రములు ధరించిన యిద్దరు మనుష్యులు వారియొద్ద నిలువబడిరి. వారు భయపడి ముఖములను నేల మోపి యుండగా వీరు–సజీవుడైన వానిని మీ రెందుకు మృతులలో వెదకుచున్నారు? ఆయన ఇక్కడలేడు, ఆయన లేచియున్నాడు; ఆయన ఇంక గలిలయలో ఉండి నప్పుడు –మనుష్యకుమారుడు పాపిష్ఠులైన మనుష్యుల చేతికి అప్పగింపబడి, సిలువవేయబడి, మూడవ దినమందు లేవవలసియున్నదని ఆయన మీతో చెప్పిన మాట జ్ఞాపకము చేసికొనుడని వారితో అనిరి. పేజీ 5

లూకా 24:50-51 ఆయన బేతనియవరకు వారిని తీసికొనిపోయి చేతు లెత్తి వారిని ఆశీర్వదించెను. 51వారిని ఆశీర్వదించుచుండగా ఆయన వారిలోనుండి ప్రత్యేకింపబడి పరలోకమునకు ఆరోహణుడాయెను. పేజీ 5

లూకా 2:40 బాలుడు జ్ఞానముతో నిండుకొనుచు, ఎదిగి బలము పొందుచుండెను; దేవుని దయ ఆయనమీద నుండెను. పేజీ 3

లూకా 2:41-47 పస్కాపండుగప్పుడు ఆయన తలిదండ్రులు ఏటేట యెరూషలేమునకు వెళ్లుచుండువారు. ఆయన పండ్రెం డేండ్లవాడై యున్నప్పుడు ఆ పండుగ నాచరించుటకై వాడుకచొప్పునవారు యెరూషలేమునకు వెళ్లిరి. ఆ దినములు తీరినతరువాత వారు తిరిగి వెళ్లుచుండగా బాలుడైన యేసు యెరూషలేములో నిలిచెను. ఆయన తలి దండ్రులు ఆ సంగతి ఎరుగక ఆయన సమూహములో ఉన్నాడని తలంచి, యొక దినప్రయాణము సాగిపోయి, తమ బంధువులలోను నెళవైనవారిలోను ఆయ నను వెదకుచుండిరి. ఆయన కనబడనందున ఆయనను వెదకుచు యెరూషలేమునకు తిరిగి వచ్చిరి. మూడుదినములైన తరువాత ఆయన దేవాలయములో బోధకులమధ్య కూర్చుండి, వారి మాటలను ఆలకించుచు వారిని ప్రశ్నలడుగుచు ఉండగా చూచిరి. ఆయన మాటలు వినినవారందరు ఆయన ప్రజ్ఞకును ప్రత్యుత్తరములకును విస్మయమొందిరి. పేజీ 3

లూకా 2:52 యేసు జ్ఞానమందును, వయస్సునందును, దేవుని దయయందును, మనుష్యుల దయయందును వర్ధిల్లుచుండెను.పేజీ 3

లూకా 9:60 అందుకాయనమృతులు తమ మృతులను పాతిపెట్టుకొననిమ్ము; నీవు వెళ్లి దేవుని రాజ్యమును ప్రకటించుమని వానితో చెప్పెను. పేజీ 40

సామెతలు 14:12 ఒకని యెదుట సరియైనదిగా కనబడు మార్గముకలదు. పేజీ 11

హెబ్రీయులకు 1:3-4 ఆయన దేవుని మహిమయొక్క తేజస్సును, ఆయన తత్వముయొక్క మూర్తి మంతమునైయుండి, తన మహత్తుగల మాటచేత సమస్తమును నిర్వహించుచు, పాపముల విషయములో శుద్ధీకరణము తానే చేసి, దేవదూతలకంటె ఎంత శ్రేష్ఠమైన నామము పొందెనో వారికంటె అంత శ్రేష్ఠుడై, ఉన్నత లోకమందు మహామహుడగు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండెను. పేజీలు 1 & 2 & 5

హెబ్రీయులకు 2:11-17 పరిశుద్ధపరచువారికిని పరిశుద్ధపరచబడువారికిని అందరికి ఒక్కటే మూలము. ఈ హేతువుచేతను వారిని సహోదరులని పిలుచుటకు ఆయన సిగ్గుపడక –నీ నామమును నా సహోదరులకు ప్రచురపరతును, సమాజముమధ్య నీ కీర్తిని గానము చేతును అనెను. మరియు –నే నాయనను నమ్ముకొనియుందును అనియు –ఇదిగో నేనును దేవుడు నాకిచ్చిన పిల్లలును అనియు చెప్పుచున్నాడు. కాబట్టి ఆ పిల్లలు రక్తమాంసములుగలవారైనందున ఆప్రకారమే మరణముయొక్క బలముగలవానిని, అనగా అపవాదిని మరణముద్వారా నశింపజేయుటకును, జీవితకాలమంతయు మరణభయముచేత దాస్యమునకు లోబడినవారిని విడిపించుటకును, ఆయన కూడ రక్తమాంసములలో పాలివాడాయెను. ఏలయనగా ఆయన ఎంతమాత్రమును దేవదూతల స్వభావమును ధరించుకొనక, అబ్రాహాము సంతాన స్వభావమును ధరించుకొనియున్నాడు. కావున ప్రజల పాపములకు పరిహారము కలుగజేయుటకై, దేవుని సంబంధమైన కార్యములలో కనికరమును నమ్మకమునుగల ప్రధానయాజకుడగు నిమిత్తము, అన్నివిషయములలో ఆయన తన సహోదరుల వంటివాడు కావలసివచ్చెను. తాను శోధింపబడి శ్రమ పొందెను గనుక శోధింపబడువారికిని సహాయము చేయ గలవాడై యున్నాడు. పేజీలు 1 & 2 & 20

హెబ్రీయులకు 2:14-15 ఏలయనగా ఆయన ఎంతమాత్రమును దేవదూతల స్వభావమును ధరించుకొనక, అబ్రాహాము సంతాన స్వభావమును ధరించుకొనియున్నాడు. పేజీ 4

హెబ్రీయులకు 4:12 ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గముకంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభ జించునంతమట్టుకు దూరుచు, హృదయముయొక్క తలం పులను ఆలోచనలను శోధించుచున్నది. పేజీ 24 & 26

హెబ్రీయులకు 4:3 కాగా జగత్పునాది వేయబడినప్పుడే ఆయన కార్యములన్నియు సంపూర్తియైయున్నను ఈ విశ్రాంతినిగూర్చి –నేను కోపముతో ప్రమాణముచేసినట్టువారు నా విశ్రాంతిలో ప్రవేశింపరు అని ఆయన చెప్పిన మాట అనుసరించి, విశ్వాసులమైన మనము ఆ విశ్రాంతిలో ప్రవేశించుచున్నాము. పేజీ 13

హెబ్రీయులకు 4:6-7 కాగా ఏవరో కొందరు విశ్రాంతిలో ప్రవేశించు దురను మాట నిశ్చయము గనుకను, ముందు సువార్త వినినవారు అవిధేయతచేత ప్రవేశింపలేదు గనుకను, నేడు మీ రాయన మాట వినినయెడల మీ హృదయములను కఠినపరచుకొనకుడని వెనుక చెప్పబడిన ప్రకారము, ఇంత కాలమైన తరువాత దావీదు గ్రంథములో–నేడని యొక దినమును నిర్ణయించుచున్నాడు. పేజీ 13

హెబ్రీయులకు 9:22 మరియు ధర్మశాస్త్ర ప్రకారము సమస్త వస్తువులును రక్తముచేత శుద్ధిచేయబడుననియు, రక్తము చిందింపకుండ పాప క్షమాపణ కలుగదనియు సామాన్యముగా చెప్పవచ్చును. పేజీ 4


**అమెజాన్ లో లేక ఇతర క్రైస్తవ పుస్తకాలయాలలో దొరుకు ఇతర సిధులు. వీటిని మీరు కొనుగోలు చేయవచ్చు.**

- The Rest of the Gospel, Dan Stone and David Gregory
- Classic Christianity, Bob George
- Handbook to Happiness, Charles Solomon
- Ins and Out of Rejection, Charles Solomon
- Lifetime Guarantee, Bill Gillham
- The Normal Christian Life, Watchman Nee
- Sit Walk Stand, Watchman Nee
- Release of the Spirit, Watchman Nee
- Birthright, David Needham
- The True Vine, Andrew Murray
- Abide in Christ, Andrew Murray
- Absolute Surrender, Andrew Murray
- Victory in Christ, Charles Trumbull
- The Key to Triumphant Living, Jack Taylor
- The Saving Life of Christ, W. Ian Thomas
- The Gift of Forgiveness, Charles Stanley
- The Blessing of Brokenness, Charles Stanley
- Adversity, Charles Stanley
- Truefaced, John Lynch
- My Utmost for His Highest (Devotional), Oswald Chambers
- Forgiven Forever, Bob George
- The Grace Awakening, Charles Swindoll
- The Sufficiency of Christ, John MacArther
- Hudson Taylor's Spiritual Secret, Dr. and Mrs. Howard Taylor
- Weekly e-devotional GraceNotes, John Woodward. Available through www.GraceNotebook.com
- For Me to Live is Christ, Group study course, Charles Solomon
- The Cross, Your Victory Today, CD Series by Dr. Charles Stanley (and many other sermons by Dr. Stanley)
- The Shackling of Grace, Lee LeFebre
- The Exchanged Life Conference, CD Series by Lee LeFebre
- Free at Last, Tony Evans
- Dr. Tony Evans (most sermons)
- Gregory Dickow (most sermons)
- Romans: Chapters 5-8, Any Version of the Bible
- www.gracefellowshipintl.com
- www.thelifebookstore.com
- Seeking God through Prayer & Meditation, David Howell
- Fully Alive and Finally Free, David Howell

Place Stamp Here

Prison Evangelism, Inc.
PO Box 571977 Houston,
Texas 77257

72019




నేను ఇంకా ఎక్కువగా తెలుసుకొనగోరుచున్నాను. “ప్రార్థన మరియు ధ్యానం ద్వారా దేవుని వెదకుట” అను పుస్తకము యొక్క ఒక ఉచిత కాపీను నాకు పంపండి.

పేరు ______________________________

అడ్రస్ ______________________________

ఊరు, రాష్ట్రము, పిన్ కోడ్ ______________

______________________________________

“దేవుని బిడ్డగా ఉండుట ఎలా” అను పుస్తకమును గూర్చి మీ అభిప్రాయమును మాకు తెలపండి. ____________________

______________________________________

______________________________________

______________________________________

______________________________________

______________________________________


______________________________________

______________________________________

______________________________________

Prison Evangelism, Inc. PO Box 571977 Houston Texas 77257

# దేవుని బిడ్డగా ఉండుట ఎలా



నేను క్రీస్తుతోకూడ సిలువ వేయబడియున్నాను; ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. నే నిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, నా కొరకు తన్నుతాను అప్పగించుకొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసమువలన జీవించుచున్నాను. గలతీయులకు 2:20

ఇక్కడ ఇవ్వబడిన సులువైన సత్యములను అనుభవించి, దేవునియందు నమ్మకము మరియు విశ్వాసము పరిపూర్ణమైన, సంపూర్ణమైన మరియు విజయవంతమైన జీవితమును ఎలా జీవించగలరో నేర్చుకోండి.

ఈ పుస్తకమును ఎలా ఉపయోగించాలి:

- దేవునితో సమాధానపడుటకు మార్గముగా మరియు మార్గదర్శకముగా
- రక్షణ అనుభవమును అర్థము చేసుకొనుటకు మార్గముగా
- వ్యక్తిగత లేక గ్రూపు బైబిల్ స్టడీ కొరకు (223 సంపూర్ణ బైబిలు వచనములు)
- ముప్పై-రోజుల భక్తి మరియు ధ్యాన మార్గదర్శకముగా, ఉదాహరణలను మరియు బైబిలు వచనములను ఉపయోగించండి

రచయితయైన డేవిడ్ హోవెల్ తిరిగి జన్మించిన దేవుని బిడ్డ అయ్యున్నాడు. ఈ పుస్తకములో ఉన్న సమాచారము స్వార్థముతోను, స్వయం-కేంద్రిత జీవితములోను అనేక సంవత్సరములు జీవించిన తరువాత యేసు క్రీస్తు అతనికి ఇచ్చిన అనుభవము, బలము మరియు నిరీక్షణను ఈ పుస్తకములోని సమాచారము ప్రతిబింబిస్తుంది. ఉదాహరణలు, వచనములు మరియు వాక్యభాగము ద్వారా; యేసు క్రీస్తు మీద నమ్మకము మరియు ఆయనను గూర్చిన అవగాహన మరియు రక్షణ అనుభవము ఈ భూమి మీద విజయవంతమైన, సంపూర్ణమైన జీవితమును మరియు దేవునితో సమాధానమును కలిగిస్తుంది అని హోవెల్ చూపాడు.

ISBN 978-0-578-14157-2
90000>
9 780578 141572